
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 4 , సెప్టెంబర్ 2024 16 పేజీలు



## ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలి

...అధికారులను ఆదేశించిన కలెక్టర్ నారాయణరెడ్డి



6లో...



## గండ్లు పడ్డ చెరువుల పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు

- రైతులకు ఎకరానికి రూ.10 వేలు ప్రకటన

2లో..

- హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి సుడిగాలి పర్యటన
- బాధితులను ఓదార్చి ప్రభుత్వ సహాయం అందిస్తామని హామీ
- వర్షాల వల్ల నష్టపోయిన ఇండ్లకు రూ.10 వేలు
- రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



## పేరుకే పెద్దాసుపత్రి

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నాగార్జునసాగర్ డ్యాం ఏరియా హాస్పటల్‌లో డాక్టర్లు నర్సులు నిర్లక్ష్యం

మధ్యాహ్నం 12 దాటితే పత్తా జాడ లేకుండా పోతున్న వైద్య సిబ్బంది

అరిగోసలు పడుతున్న రోగులు, పట్టించుకున్న నాధుడే కరువు

ఇంజక్షన్ రూమ్ దగ్గర రోగుల పడిగాపులు

10 గంటలకు వచ్చి 12 గంటలకు వెళ్లిపోతున్న డాక్టర్లు

రోగులు సూపరిండెంట్‌కు ఫిర్యాదు

2 గంటలే ఆన్‌లైన్...తరువాత ఆఫ్ లైన్

నాగార్జునసాగర్ 03 ప్రభాతవార్త

2లో..



## నష్టపరిహారం ఎకరానికి రూ.30 వేలు ఇవ్వాలి

-గండ్లు పడ్డ ప్రాంతాలను పరిశీలించిన మాజీ మంత్రులు

నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:
మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామ సమీపన 132వ కిలోమీటర్ వద్ద సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడ్డ ప్రాంతాలను మంగళవారం మాజీ మంత్రులు పరిశీలించారు. తన్నీరు హరీష్ రావు, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలు గండ్లు పడ్డ ప్రదేశాలను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వము, అధికారుల నిర్లక్ష్యం కారణంగా గండ్లు పడ్డాయని ఆరోపించారు.

2లో...



## కుర్చీల్లోంచి కదలని ఎక్సైజ్ అధికారులు

- బెల్ట్‌షాపులపై దాడులు చేస్తున్న వైన్‌షాపుల ప్రైవేటు సైన్యం
- పర్మిట్ రూంలున్న ఆరుబయటనే సిట్టింగ్‌లు
- అర్ధరాత్రి వరకు హంగామా సృష్టిస్తున్న మద్యం బాబులు
- భయాందోళనకు గురవుతున్న మహిళలు
- ఒంటరిగా బయటకు వెళ్ళలేని దుస్థితి
- గుడ్లప్పగించి చూస్తున్న ఎక్సైజ్ ఉన్నతాధికారులు

2లో..



## కుర్చీల్లోంచి కదలని ఎక్సైజ్ అధికారులు

*భువనగిరి, ప్రభాతవార్త :*

**మోదటి పేజి తరువాయి :** జిల్లాలో ఏ గల్లీలో చూసిన బెల్ట్‌షాపుల్లో విచ్చలవిడిగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తూనే ఉన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పీల్చి పిచ్చి చేస్తున్న కల్తీ మద్యాన్ని నిరోధించాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం కుర్చీ వదలకుండా కాలక్షేపానికే పరిమితమవుతున్నారన్న అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా బెల్ట్‌షాపులు రోజు రోజుకు మరిన్ని పెరగడంతో పాటు కల్తీ మద్యాన్ని ఒకవైపు, మరోవైపు అందిన కాడికి నిబందనలను విస్మరిస్తూ నిలువునా దోచుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితులపై ఉక్కుపాదం మోపాల్సిన ఎక్సైజ్ శాఖ అడ్రస్సు లేకపోయినప్పటికి కొంతమంది వైన్‌షాపు నిర్వహకులు సిండికేట్‌గా మారడంతో పాటు ప్రైవేటు వ్యక్తులను ఏర్పరుచుకుని ఇతర ప్రాంతాల నుంచి మద్యాన్ని తెచ్చి అమ్ముతున్నారంటూ ఏకంగా ఎక్సైజ్ అధికారుల తరహాలోనే దాడులు నిర్వహిస్తున్నారు. మంగళవారం అడ్డగూడూరు మండలంలోని కొన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులపై వైన్‌షాపులను ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు వ్యక్తులు దాడులు చేసి మద్యం సీసాలను తీసుకుపోయినట్లు తెలుస్తుంది. కాగా గత వారం రోజులుగా జిల్లాలో బెల్ట్‌షాపుల సారధ్యంలో కల్తీ మద్యాన్ని అంట కడుతూ ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేస్తుండడంతో అనేక గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుంది. జిల్లా కేంద్రంతో పాటు హైవే రహదారుల వెంట కొన్ని వైన్‌షాపులకు పర్మిట్ రూంలు ఉన్నప్పటికి ఆరుబయటనే సిట్టింగ్‌లు యద్దేశ్చగా కొనసాగుతున్నా ఎక్సైజ్ శాఖ దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అర్ధరాత్రి దాక మద్యం బాబులు పీకల్లోతు తప్పతాగి హంగామా సృష్టించడంతో దారిన పోయే మహిళలు బిక్కుబిక్కుంటూ తీవ్ర భయాందోళన నడుమ ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ దారిన గుండా ఒంటరిగా మహిళలు వెళ్ళలేనంత పరిస్థితులు చోటుచేసుకున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వైన్‌షాపులకు సమీపంలోనే ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన పర్మిట్ రూంలు ఉన్నప్పటికి కొంత మంది హోటళ్లు, దాబాల నిర్వహకులు పర్మిట్ రూంలను తలపించే తరహాలో మద్యం విక్రయాలను సాగిస్తున్నారు. పర్మిట్ రూంలు పేరుకే పరిమితం అవుతున్నాయే తప్ప పుట్టగొడుగుల్లా అనధికారిక పర్మిట్ రూంల సిట్టింగ్ కొనసాగుతున్నాయి. మద్యం బాబుల ఆగడాల కారణంగా దారిన పోయే ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో లైసెన్స్ పొందిన 82 మద్యం షాపులు కొనసాగుతున్నప్పటికి సుమారుగా 4వేల పైచిలుకు బెల్ట్‌షాపులు గ్రామాల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. జిల్లా పరిధిలోని రాజాపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, మోటకొండూర్, అడ్డగూడూరు, మోత్కూరు, భువనగిరి, తదితర మండలాల్లో బెల్ట్‌షాపుల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరిపోతున్నాయే తప్ప తగ్గడం లేదని మహిళా సంఘాల ప్రతినిధులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఒకవైపు శాంతిభద్రతలకు, మరోవైపు ఎక్సైజ్ శాఖ నిబంధనలకు తూట్లు పొడుస్తూ పెచ్చుమీరిపోతున్న బెల్ట్‌షాపుల ఆగడాలకు కళ్ళెం వేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు. జిల్లాలో కొన్ని వైన్‌షాపుల నిర్వహకులు రిటైల్, హోల్‌సెల్ కౌంటర్లుగా విభజన చేసి బెల్ట్‌షాపు నిర్వహకుల నుంచి ఎమ్మార్పీ రేట్లను అధిగమిస్తూ లక్షల రూపాయలను నెలవారీగా అదనంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై కొరడా జలిపించాల్సిన ఆ శాఖ ఉన్నతాధికారులు సదరు వైన్‌షాపుల వైపు దృష్టి సారించకపోవడం పట్ల ఆ శాఖ పనితీరుపై అనేక ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీనికి తోడు జిల్లాలో ప్రధాన పుణ్యక్షేత్రాలను అడ్డాలుగా ఎంచుకుని కొంతమంది బెల్ట్‌షాపు నిర్వహకులు ఆడిందే ఆట, పాడిందే పాటగా మద్యం ప్రియుల నుంచి అందిన కాడికి దోచుకోవడమే కాకుండా కల్తీ మద్యం విక్రయాలను జోరుగా జరుపుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్న నిద్రమత్తులో నుంచి మేల్కొని పర్మిట్ రూంలు ఉన్న ఆరు బయటకే సిట్టింగ్‌లు నిర్వహిస్తున్న కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెల్ట్‌షాపులపై ఏ మేరకు ఉక్కుపాదం మోపుతారో వేచి చూడాల్సిందే.

## ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:*

**మోదటి పేజి తరువాయి :** ముందు జాగ్రత్తలు తీసుకుంటే సమస్య ఉత్పన్నం కాకపోయేదని అన్నారు. వందల ఎకరాలు నీట మునిగినందున జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారము అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇసుకమేట వేసిన వారికి ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారము ఇవ్వాలన్నారు. నాట్లు వేసిన పది రోజులోపే ఎడమ కాలువకు గండు పడడంతో వరద నీటికి వేసిన నాట్లన్నీ కొట్టుకుపోయాయి అన్నారు. వరి సాగుకు పెట్టిన పెట్టుబడి ప్రయో జనం లేకుండా పోయిందన్నారు. ప్రమాద సమయంలో ఓపెన్ చేసే ఎస్కేప్ ఛానల్ ఉన్నప్పటికీ తెరవకుండా ఉదాసీనంగా వ్యవహరించారన్నారు. అధికారులకు రైతులు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడంతో ప్రమాదము జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ ముందు పలు డిమాండ్‌లను ఉంచినందున వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ రైతుల పక్షాన నిలబడి న్యాయం జరిగేంత వరకు పోరు సాగిస్తుందన్నారు. రైతులు అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. గండ్లు పడటానికి కారణాలపై ఆరా తీశారు. అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వము జాప్యం చేయకుండా నష్టపరిహారము వెంటనే మంజూరు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద గౌడ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఎమ్మెలల్సీ శంబిపూరి రాజు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, వెంకట నరసయ్య, పల్లా నర్సి రెడ్డి, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## గండ్లు పడ్డ చెరువుల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

అకాల వర్షం వల్ల దెబ ్బతిన్న చెరువులను, కుంటలను, కాలువలను యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చి పునరుద్ధరణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలనలో భాగంగా మొదట మున్సిపాల్టీ పరిదిలో 1వ వార్డులోని దద ్దనాల చెరువు కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వర్షంవల ్ల తమకు జరిగిన నష్టాన్ని మంత్రితో గోడు విన్నవించుకున్నారు. వర్షం వల్ల దెబ్బతిన్న గృహాల వారికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందిస్తామని తెలిపారు. వరద ప్రవాహం వల్ల దద్దనాల చెరువు వద్ద ధ్వంసమైన డ్రైనేజీని పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం 7వ వార్డుపరిధిలో ముత్యాలమ్మ గుడి, శివాలయం ప్రాంతాలను సందర్శించి మాట్లాడుతూ హుజూర్‌నగర్ ట్యాంక్ బండ్ పేరుతో ఊరచెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్మించిన డ్రైనేజీ నిర్మాణం స క్రమంగా లేదని, ప్లానింగ్ మార్చాలని సూచించినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ విషయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించి పేద ప్రజల ఇండ్లకు నష్టం కలిగించేలా నిర్మాణాలకు కారణమై అనుమతించిన సంబంధిత ఏఈ శ్రీని వాస్‌ను ఛీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబుకు ఫోన్ ద్వారా తెలిపి సస్పెండ్ చేయాలని ఆదేశాలిచ్చారు. అలాగే పట్టణ పరిధిలోని వర్తకసంఘం తడిచిన ఎరువుల బస్తాలను, అలాగే మఠంపల్లి బైపాస్ రోడ్డు వద్ద దెబ్బతిన్న రోడ్డును పరిశీలించి దెబ్బతిన్న రోడ్డును వెంటనే నూతనంగా నిర్మించాలని పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీర్‌కు ఆదేశాలిచ్చారు. అలాగే మండలంలోని బూరుగడ్డకు వెళ్లే దారిలో నల్లచెరువుకు పడ్డ గండి ప్రాంతాన్ని ఆయన పరిశీలించి వెంటనే గండిని పూడ్చి మరమ ్మతులుచేపట్టాలని వరద ప్రవాహం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప ్పన అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మఠంపల్లి మండలం చౌటపల్లిఊర చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వరద ఉధృతికి నష్టపోయిన ఎన్‌సిఎల్ కాలనీ వాసులకు సాగర్ సిమెంట్స్ యాజమాన్యం ద్వారా అందిం చిన బియ్య ం, నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మేళ్లచెరువు వరద ప్రాంతాలను పరిశీలించి దెబ్బ తిన ్న రోడ్లను పునర్ నిరి ్మంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నాగేందర్, మున్సిపల్ కమీషనర్ యాకూబ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఎన్‌ఎస్పీ ఏఈ శ్రీనివాస్, సీఐ జి.చరమందరాజు, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఈడ్పుగంటి సుబ్బారావు, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఐఎన్‌టియుసి రా ష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికారు ్జన్, కాంగ్రెస్ నాయకులు మన్సూర్ అలీ, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సైదామేస్త్రీ, కుక్కడపు మహేష్‌గౌడ్, ఎడ్ల విజయ్, వల్లపుదాసు కృష్ణగౌడ్, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, వీర్లపాటి గాయత్రి భాస్కర్, కొమ్ము శ్రీను, చిలకబత్తిని సౌజన్య ధనుంజయ్ పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్పీ ఏఈ తుమ్మల శ్రీనివాస్ సస్పెండ్

### - ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నీటిపారుదలశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తుమ్మల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఊర చెరువు నిర్మాణం, డ్రైనేజీ మళ్లింపు విషయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించి సమీపంలోని గృహాలు,రోడ్లు వరద వల్ల నష్టపోవడానికి కారణమయ్యారని శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని ఛీఫ్ ఇంజనీర్ రమేష్‌కు మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. తాను ఎంపిగా ఉన్న సమయంలో డిజైన్ మార్చాలని కోరినా స్పందించలేదని నేడు దాని వల్ల వరద నష్టం ఏర్పడిందని ఆయన తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎలాంటి అధికారిపైన అయినా చర్యలుంటాయని ఆయన తెలిపారు.

### పేరుకే పెద్దాసుపత్రి...

## ఇంజక్షన్ ఇచ్చే నాధుడే లేడు

*నాగార్జునసాగర్ 03 ప్రభాతవార్త*

పేద, మధ్య తరగతి ప్రజలకు జబ్బు చేస్తే మొదటగా ప్రభుత్వ ధర్మాస్పత్రి వైపే చూస్తారు. ఇక్కడ ఉచితంగా వైద్యం, మందులు, పెద్ద డాక్టర్లు ఉంటారనే నమ్మకంతో ప్రభుత్వ ఆస్పత్రికి వస్తుంటారు. వైద్యఆరోగ్య శాఖకు నిర్లక్ష్యపు రోగం పట్టుకున్నది. ఏ మాత్రం సమయపాలన పాటించకుండా నిద్రావస్థలో తూగుతున్నది. నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యల తీరు రోగులను అష్టకష్టాలపాలు చేస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను పట్టించుకునే నాధుడు కరువవడంతో వైద్యులు, సిబ్బంది సమయపాలన అసలు పాటించడం లేదంటూ రోగులు ఆరోపిస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి నాగార్జునసాగర్ కమల నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రికి ఓపి కోసం క్యూ కడుతున్న రోగులు విష జ్వరాలతో ప్రజలు బెంబెలేత్తుతున్నారు. ప్రతి ఇంట్లో జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్న వారే కనిపిస్తున్నారు. ప్రజలను విష జ్వరాలు పట్టి పీడిస్తున్నాయి. టైఫాయిడ్, డెంగీ, మలేరియా కూడబలుక్కున్నట్టు ముప్పేట దాడి చేస్తున్నాయి. కొంతమందిలో విష జ్వరాలు ప్రాణాంతకంగా మారుతుండడం ఆందోళన కలిగిస్తోంది. వాతావరణ మార్పులతో జనం జ్వరాల బారిన పడుతున్నాడు. ఉదయం 10 గంటలకు రావడం రెండె రెండు గంటలు ఉండి విధుల నుంచి నిష్క్రమించడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిలో చాలా మందికి సొంత క్లినిక్‌లు ఉండడంతోనే ఇలా ప్రవర్తిస్తున్నారంటూ ప్రచారం జరుగుతుంది. వీటిపై ప్రధానంగా దృష్టి సారించాల్సిన అధికారులు వైద్యులకు వత్తాసు పలకడంతో సమస్య జఠిలమైందని చెప్పుకోవచ్చు.

**ఆన్‌లైన్ దరఖాస్తు విధానం రోగులకు యమపాశం...**

రోగుల వివరాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ దరఖాస్తు విధానం రోగులకు యమపాశంగా మారింది. రోగులు గంటల తరబడి ఆన్‌లైన్ కోసం నిలబడి దరఖాస్తు చేసుకోని వైద్యుడి దగ్గరికి వెళ్తే తీరా ఆ వైద్యుడు ఓపి నుండి వారి సొంత క్లినిక్‌లోకి వెళ్లిపోవడం రోగులను ఇబ్బందులకు గురి చేస్తుంది. నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలో పలు మండలాలు, గ్రామాల నుండి మెరుగైన వైద్యం కోసం నిరుపేదలు సాగర్ నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రికి రావడం అందరికి తెలిసిన విషయమే. నిత్యం వందలాది మంది రోగులు మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చిన వారికి సరైన వైద్యం అందడం లేదన్నది రోగులు, స్థానికుల నుంచి వస్తున్నా ఫిర్యాదు. వైద్యం కోసం వచ్చిన రోగులు అవస్థలు పడుతున్న పట్టించుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు లేరనే చెప్పాలి. రోగులకు అంతంతమాత్రంగానే వైద్యం ఆసుపత్రిలో ఎక్కువ శాతం బెడ్లు రోగులు లేకుండా ఖాళీగానే ఉంటున్నాయి. రోగులకు స్ట్రక్చర్‌పై సెలైన్ పెట్టి వైద్యులు నర్సులు మరిచిపోయిన ఘటనలు కోకొల్లలు ఉన్నాయి. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు రోగులను పరిశీలిస్తున్న సమయంలో ఎక్కువ సమయం ఫోన్‌లో గడపడం పనిచేసే ఆ రెండు గంటలు తమ సొంత క్లినిక్‌లు ఎక్కడ ఉన్నాయో వాటి వివరాలు రోగులకు వివరిస్తూ అక్కడికి వస్తే మీకు సరైన వైద్యం అందిస్తామని చెప్పడం ఇక్కడ దీనస్థితికి అద్దంపడుతుంది. దవాఖానాలో డాక్టర్ల నిర్లక్ష్యంతో రోగులకు కష్టాలు తప్పడం లేదు. అధునాతన వైద్య పరికరాలు కలిగిన ఈ దవాఖానాకు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రోగులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఒక్కోరోజు ఒక్కో విభాగానికి చెందిన స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని అధికారులు ముందస్తుగా ప్రకటించారు. కానీ వైద్యం కోసం వస్తున్న రోగులకు ఇక్కడ చుక్కెదురవుతుంది. సమయపాలన పాటించకుండా డాక్టర్లు గంటల తరబడి ఆలస్యంగా వస్తున్నారు. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓపి విభాగంలో వైద్య సేవలు అందించాల్సిన డాక్టర్లు సమయానికి రావడం లేదు. దవాఖానాలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం వరకు ఓపి నిర్వహిస్తారు. అయితే డాక్టర్లు మాత్రం సమయపాలన లేకుండా 10 గంటల తర్వాతనే వస్తుండడంతో రోగులు పడిగాపులు కాస్తున్నారు. ఉదయం 9 గంటలకు ముందే సుదూర ప్రాంతాల నుంచి వచ్చి రోగులు ఓపిలో పేరు నమోదు చేసుకోని సంబంధిత డాక్టర్ల చాంబర్ల ఎదుట క్యూ కట్టారు. 10 గంటలు డాక్టర్లు రాలేదు. ఇది ఒకరోజు కాదు. ప్రతిరోజు ఓపిలో జరుగుతున్న తంతు ఇది బయోమెట్రిక్ హాజరు ఉన్న డాక్టర్ల తీరు మారడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

### సాగర్ ప్రాజెక్టుకు క్రమండా

## తగ్గుముఖం పడుతున్న వరద

*నాగార్జునసాగర్ 03 ప్రభాతవార్త*

గత ఐదు రోజులుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 5 లక్షల క్యూసెక్కుల కంటే ఎక్కువ భారీ వరద ఇన్ ఫ్లోగా వచ్చి చేరుతుంటే మంగళవారానికి ఈ వరద ప్రవాహం ఒకేసారి తగ్గుముఖం పట్టి సాయంత్రం 6 గంటలకు 276447 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. అయితే రిజర్వాయర్ నిండుకుండను తలపిస్తూ నీటి నిల్వ సామర్థ్యం పూర్తిస్థాయికి చేరుకోవడంతో మంగళవారం కూడా ప్రాజెక్టు 26 గేట్ల ద్వారా నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. గతంలో కంటే గేట్ల ఎత్తును తగ్గించి 12 గేట్లను 10 అడుగులు, 14 గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తి 277702 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 29435 క్యూసెక్కులు కుడి కాలువ ద్వారా 6979 క్యూసెక్కులు, ఎస్ఎల్‌విసి ఏఎంఆర్‌పి ద్వారా 1800 క్యూసెక్కులు లెవెల్ కెనాల్ వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. అయితే ఎడమ కాలువ ద్వారా ఎటువంటి నీటి విడుదల కొనసాగడం లేదు. ప్రాజెక్టుకు ఇన్ ఫ్లోగా 276447 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంటే ఇన్ ఫ్లో కంటే ఎక్కువ మొత్తంలో 316516 క్యూసెక్కుల నీటిని ఔట్ ఫ్లోగా దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ రిజర్వాయర్ గరిష్ట నీటిమట్టం 590 అడుగులకు గాను 585.90 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టిఎంసిలకు 300.3015 టిఎంసిలుగా ఉన్నది.

# రైతు రుణమాఫీ కోసం క్షేత్ర స్థాయిలో విచారణ

*చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట రుణాల మాఫీ విషయంలో రేషన్ కార్డు లేని వారికి రుణమాఫీ చేయడం కోసం కుటుంబ సభ్యుల వివరాలను సేకరించడంలో వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. మంగళవారం ఎస్.లింగోటం, తాళ్లసింగారం గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసి రైతుల నుంచి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా రుణమాఫీ ఆప్‌లో ప్రత్యక్షంగా కుటుంబ సభ్యుల ఫోటోలను అప్‌లోడ్ చేస్తున్నట్లు ఎంఎఓ ముత్యాల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రేషన్ కార్డులు లేక రుణమాణీ కాని రైతులు 1623 మంది జాబితా ఉండగా అందులో ఇప్పటి వరకు 424 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. పూర్థి స్థాయిలో రైతుల వివరాలను షెడ్యూల్ ప్రకారం త్వరగా సర్వే చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. కాగా తాళ్లసింగారంలో చేపట్టిన సర్వేను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18072 దరఖాస్తులు ఉండగా



ఇప్పటి వరకు 5372 మంది రైతుల వివరాలను ఆన్‌లైన్ చేయడం జరిగిందన్నారు. మిగతా దరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు శంకరయ్య, కృష్ణ, లావణ్య, ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**: జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** ప్రస్తుతం విస్తరిస్తున్న సీజనల్ వ్యాధులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే వైద్యులకు సూచించారు. మంగళవారం తంగడపల్లి పిహెచ్‌సిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం చేపడుతున్న వైద్య సేవలు, అందిస్తున్న మందులు, రక్త పరీక్షలు తదితరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నివారణ, పరిశుభ్రత తదితరాలపై వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా దామెరలో అసంపూర్తిగా మిగిలిపోయిన పిహెచ్‌సి సెంటర్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. అసంతపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డా॥కాటం రాజు, డా॥సంపత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, పంచాయతీరాజ్ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది

**రుణమాఫీ కాని వారు మండల వ్యవసాయ శాఖ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్**



**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాణీ వస్తుందని, రుణమాఫీ కాని వారు మండల వ్యవసాయ శాఖ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ స్పష్టం చేశారు. మంగళవారం నారాయణపురం మండల కేంద్రంలోని రైతు వేధికలో నిర్వహించిన రుణమఫీ కాని రైతుల కుటుంబ నిర్ధారణ కోసం నిర్వహించిన ప్రత్యేక వివరాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల నుంచి వస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల నిల్వల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులందరూ మండల పరిధిలో ప్రత్యేకంగా చేపట్టిన కుటుంబ నిర్ధారణ కార్యరకమంలో పాల్గొని తమ దరఖాస్తులను ఇవ్వాల్సిందిగా ఆయన సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఒక్కో రోజు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని, ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పావని, ఎఇఓ ఆర్.నవీన్, జె.సైదులు, బి.శివకుమార్, పి.స్వప్నిక, జి.సోమప్ప, ఎం.అనురాధ తదితరులున్నారు.

# జలమయమైన రోడ్లను పరిశీలించిన మాజీ ఎంపిటిసి గోళి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటయ్య

*బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు బీబీనగర్‌లోని పలు కాలనీల్లో రోడ్లు జలమయం అయ్యాయి. అందులో భాగంగా టీచర్స్ కాలనీలోని మంక్త నాయక్ ఇంటికి పక్కన ఉన్న సిసి రోడ్డు మీద నిలిచిన నీరు వల్ల కాలనీ వాసులు చాలా ఇబ్బంది కరంగా మారడంతో కాలనీలో నివసిస్తున్న మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్యగౌడ్, కాలనీ వాసులతో కలిసి రోడ్డును పరిశీలించారు. అదే విధంగా వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట వినోద్, సోమ శివకుమార్, పంజాల సాధనంద్‌గౌడ్, ఉప్పాలంచి శ్రీకాంత్, ఒగ్గు నాగరాజు, మనోహర్, దార విజయ్, మణికంఠ కాలనీ వాసులు తదితరులున్నారు.





## నేరాలు-దారుణాలు

# డోజర్ తగిలి వ్యక్తి మృతి

*చండూరు రూరల్,3సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మండలంలో డోజర్ తగిని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలం తాస్కానిగూడెం గ్రామానికి చెందిన వర్కాల సత్తయ్య అతని భార్య యాదమ్మ వారి బైక్‌పై చండూరు గ్రామానికి వస్తుండగా, చండూరు స్మశానవాటిక దగ్గర్లో చేరుగా, అదేసమయంలో రోడ్ పక్కన చెత్తను డోజర్‌తో నెట్టుతూ ఉండగా ప్రమాదవశాత్తు బైక్‌ను ఢీ కొట్టడంతో వర్కాల యాదయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు ,అతని భార్య యాదమ్మకు గాయాలు అయ్యాయని తెలిపారు.యాదమ్మను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.మృతుడి కూతురు పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పిడిఎఫ్ బియ్యం పట్టివేత

*చండూరు రూరల్,3సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చండూరు మండలంల గుండ్లపల్ల గ్రామానికి వందనపు నరేందర్ అనే వ్యక్తి పిడిఎస్ బియ్యం డంప్ చేసినట్లు నమ్మదగిన సమాచారం మేరకు చండూరు ఎస్ఐ ఎస్.వెంకన్న సిబ్బందితో కలిసి మంగళవారం గుండ్లపల్లి గ్రామ శివారులో 22 బ్యాగులలో(11క్వింటాళ్లు)నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుతో మహిళ మృతి

*నాగారం 03 ప్రభాతవార్త*



బస్సు లో ప్రయాణిస్తూ గుండెపోటుతో మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన జటంగి యాదమ్మ(55) ఛాతీలో నొప్పి వస్తుందని హాస్పటల్‌కు వెళ్లడం కోసం మామిడిపల్లి నుండి ఫణిగిరి స్టేజి వద్దకు వచ్చి బస్సు ఎక్కి వెళ్తుండగా అర్వపల్లి సమీపంలోకి రాగానే గుండెపోటుతో మరణించినట్లు మృతురాలి కుమార్తె తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా హాస్పటల్‌కు తరలించినట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలి భర్త అవిలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అర్వపల్లి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

# కరాటేలో లిటిల్ బడ్స్ విద్యార్థులకు మెడల్స్

*బీబీనగర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



కతెలంగాణలోని ఖాజీపేటలో వివికె.ఓరుగల్లు డ్రాగన్ స్కూల్ ఆఫ్ జపాన్ కరాటే షోటోకై వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఇన్విటేషనల్ మారిషల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్-2024లో బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. కట్ట నమిత్, గుంజి తేజ ప్రకాష్‌లు బంగారు పథకాలను సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్త పోటీల్లో గెలుపొంది బీబీనగర్‌కు, పాఠశాలకు పేరు తెచ్చిన విఠ్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సుక్క కాశీ విశ్వనాథ్, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులను పుస్తకాలే పరిమితం చేయకుండా వారిలో పోటీతత్వం పెంచేలా ఆటలతో ప్రావీణ్యులను చేసేలా కార్యక్రమాలను రూపొందించానలి కోరారు. ఉపాధ్యాయులు రామూర్తి, బాలస్వామి, మంజుల, మమత, దీప, జోసెఫ్, విష్ణువర్ధన్ తదితరులున్నారు.

# నిధులు కేటాయించకుండా విమర్శించడం తగదు



నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: గడిచిన పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిధులు కేటాయించి కనీసం కాలవలు లిఫ్టులు మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యం చేశాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎడతెరప లేకుండా కురిసిన వర్షాలకు వరద తాకిడికి పాలేరు వాగు పొంగి సాగర్ ఎడమ కాలవైపు రివర్స్ వాటర్ రావడం వల్ల రామ చంద్రపురం రంగుల బ్రిడ్జి వద్ద భారీ గండి పడిందన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామచంద్రపురం గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావజు, జగదీష్ రెడ్డి, సబిత ఇంద్రారెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపైన చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు నీటిపారుదల శాఖకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా పనులు చేయకుండా నిర్లక్ష్యం చేసిన వారు 8 నెలలు కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీపైన, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిపైన, ఉత్తం పద్మావతి పైన విమర్శలు చేస్తే సహించేది లేదని, అన్ని శాఖలకకు నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ నీతిగా నిజాయితీగా రాజకీయాలు చేస్తున్న నాయకులపైన, ప్రభుత్వంపైన తప్పుడు ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను, మండల కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ, సుధీర్, మాజీ సర్పంచులు పాతకోట్ల నాగేశ్వరరావు, గుంజ అంజి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆదిమల్ల సురేష్, నాయకుల పల్లపు శ్రీను, బానాల నాగరాజు, శ్రీరాముల శ్రీను, సోమయ్య, రవి, శ్రీకాంత్, శ్రీరామ్, సతీష్, గోపి, రామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రధాన రహదారిపై గండి

-రాకపోకలకు ఇబ్బంది



**నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** మండలంలోని నడిగూడెం నుండి చాకిరాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై గండి పడింది. వర్షాలకు నీరు ప్రవహించి గండిపడటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, చాకిరాల గ్రామ మాజీ సర్పంచ్ యాతాకుల వీరస్వామి తదితరులు గండిపడిన ప్రదేశాన్ని గుర్తించి చుట్టూ కంప వేశారు. తెలియని వారు గండిలో పడే అవకాశం ఉండడంతో జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రధాన రహదారి కావడంతో నిత్యము ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. చాకిరాల, రత్నవరం, శ్రీరంగా పురం, రామాపురం, తెల్ల బెల్లి, ఎకలాస్థాన్పేట, కోదాడ తదితర గ్రామాలకు పెద్ద ఎత్తున వాహనాలు వెళ్తుంటాయి. ఈ క్రమంలో రహదారిపైన గండిపడటంతో రాకపోకలు ఇబ్బందిగానే మారింది. అధికారులు స్పందించి మరమ్మత్తులు జరపించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. భారీ వర్షాలతో పక్కనున్న పొలాల్లో భారీ వరద ప్రవహించింది. రోడ్డు కూడా పొలాల పక్కనే ఉండడంతో గండి పడింది. అధికారులు వెంటనే మరమతులు జరిపించకపోతే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. యుద్ధ ప్రాతిపదికపై గండి పూడ్చే పనులు పూర్తిగా వించాలని ప్రజలు కోరుతున్నారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ ప్రభాతవార్త: భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని షిరిడి సాయి నగర్, శ్రీరంగపురం ముంపు ప్రాంతాలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. వర్షంతో దెబ్బతిన్న ఇళ్లను, వాహనాలను పరిశీలించి బాధితులకు ధైర్యం కల్పించారు. ఇళ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఆస్తి నష్టం కలిగిన వారికి అధికారులతో అంచనా వేసి ప్రభుత్వం చేత పరిహారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. రోడ్లు ధ్వంసమైన చోట పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే 450 కోట్లతో పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. బాధితులు ఎమ్మెల్యే ముందు తమ గోడు



వెళ్ళబోసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, 18వ వార్డు కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు, కమిషనర్ రమాదేవి, కంబాల రంగా, కంబాల ప్రసాద్, చావా హరినాథ్, ఆలేటి రాంబాబు, మట్టపల్లి నాగేశ్వరరావు, నజీర్, వెంకటి, నరసింహహ, కోటేశ్వరరావు, సారధి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకోవాలి

నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: మండలలోని కాగిత రామచంద్రపురం గ్రామ సమీపాన సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండి పడటంతో మంగళవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సీపీఎం సీనియర్ నాయకులు జూలకంటి రంగారెడ్డి పరిశీలించారు. 300 ఎకరాల్లో పంట నష్టము వాటిల్లినందున బాధిత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారము వెంటనే మంజూరు చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతులు జరిపించి సాగర ఎడమ కాలువ నీరు పునరుద్ధరించాలన్నారు. అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే పరిస్థితి అదుపులో ఉండేదన్నారు. నాట్లు వేసిన వారం పది రోజుల్లో ఎడమ కాలువకు గండ్లు పడడంతో రైతులు కోలుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లు లక్ష్మి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, హనుమయ్య, కోరుట్ల శ్రీనివాస్, భద్రయ్య, వెంకన్న, ఆంజనేయులు, సీపీఐ నాయకులు పశ్య పద్మ, వెంకటయ్య, కంబాల శ్రీనివాస్, సూర్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాని రైతులు కుటుంబ నిర్ధారణ చేసుకోవాలి

**కోదాడ ప్రభాతవార్త:** రుణమాఫీ కాని రైతులు కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని కోదాడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని కాపుగల్లు రైతువేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌కి హాజరై రుణమాఫీ కాని రైతులు కుటుంబ నిర్ధారణ పత్రాలను వ్యవసాయ అధికారులకు అందించాలని తెలిపారు. భారీ వర్షాలు కారణంగా పంట నష్ట పోయిన రైతులను గుర్తించి పంట నష్టం వివరాలను పంపల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండలం వ్యవసాయ అధికారి పాలెం రజనీ, ప్యాక్స్ చైర్మన్ నంబూరి సూర్యం, ఏఈఓలు సల్మా, ఝాన్సి, మహేష్, రైతులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కోదాడ ప్రభాతవార్త:



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. మంగళవవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో చెరువును పరిశీలించి వారు మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ప్రజలు రైతులు అప్రమత్తత్వం మెలగాలన్నారు. చెరువు అలుగు పోయటం కొంతమేరకు నీటి ఉధృతి తగ్గింది అన్నారు. తిరిగి వర్షాలు వస్తే చెరువు కింది రైతులు ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వర్షం సమయంలో పొలాల వద్ద విద్యుత్ సంబంధించిన మోటార్లు, స్తంభాలు, వైర్లను మరమ్మతులు చేయించ వద్దన్నారు. రహదారి పనులు కూడా నిర్వహిస్తున్న క్రమంలో ఇబ్బంది ఎదుర్కొంటున్నప్పటికీ త్వరితగతిన పరిష్కరించేందుకు చేయనున్నట్లు గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ శాఖ దృష్టికి తక్షణమే తీసుకోవాలని అన్నారు. వారి వెంట ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

# తాడువాయి గురప్ప వాగుపై ఫార్మేషన్ రోడ్డు వేయించాలి

-బీసీ సంఘం మండల నాయకులు కోలా ఆంజనేయులు



**మునగాల ప్రభాతవార్త:** తాడువాయి గురప్ప వాగుపై ఫార్మేషన్ రోడ్డు వేయించాలని బీసీ సంఘం నాయకులు కోల ఆంజనేయులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా వర్షానికి తాడ్వాయి రాకపోకలు లేకుండా పోయాయి అన్నారు. దీంతో విద్యార్థులు ప్రజలు పలు తప్పని తిప్పలు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్న చిన్న అవసరాలకు సైతం చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. కొంతమంది అధికారులు విని విన్నట్టుగా ఉటున్నారని, ఒక అధికారి గ్రామస్తులు చూసుకోవాలని చెప్పడం మరో అధికారి మా దగ్గర బడ్జెట్ లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులకు కూడా హాస్యస్పదంగా ఉందన్నారు. ప్రజా ఇబ్బందులను తొలగించేందుకు ఇప్పటికైనా మంత్రులు ఎమ్మెల్యేలు సమస్యలపై స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలకు, వరదలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని, వరద బాధితులను, పరిహారమిచ్చి ఆదుకోవాలని సీపీఎం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. భారీ వర్షాలకు వరి, పత్తి, కంది పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్టపోయి నందున, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఉన్న సుందరయ్య భవన్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, బృందావనపురం మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, సింగల్ విండో డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు లతీఫ్ బాబు, ముసుగు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అవరోధాలు ఎదురైన అనుకున్న లక్ష్యం సాధించుకోవాలి

డిఎస్పీ కె.శివరాంరెడ్డి

*నల్లగొండ 03 (ప్రభాతవార్త)*



ఎన్ని అవరోధాలు ఎదురైనా అనుకున్న లక్ష్యం సాధించుకోవాలని నల్లగొండ డిఎస్పీ కె.శివరాంరెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని స్థానిక బొట్టు కూడా ప్రభుత్వ పాఠశాలలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా వన్ టౌన్ పోలీసులు, పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్‌రెడ్డి రాంరెడ్డి సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్డీవో రవి, వన్ టౌన్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శంకర్ విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది ఒక వ్యక్తి యొక్క పూర్తి జీవితాన్ని నిర్దేశిస్తుందని ఈ వయసులో కష్టపడి చదువుకొని అనుకున్న మంచి లక్ష్యాలను సాధిస్తే వారికి వారి తల్లిదండ్రులకు మరియు సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరూ లక్ష్య సాధన కోసం ఎన్ని అవరోధాలు ఎదురైన కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే తెలియని వయసులో చెడు వ్యసనాలకు అలవాటై తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఆర్డిఒ రవి మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలని వాటి సాధన కోసం అహర్నిశలు కష్టపడాలని సూచించారు. అలాగే వన్ టౌన్ సిఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్ వంటి విషయాలపై అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా వాటికి గురైతే వెంటనే 100 నెంబర్‌కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాలు జీవితాలను ఆగం చేస్తాయని ఎట్టి పరిస్థితుల్లో వాటి జోలికి వెళ్లరాదని తెలియజేశారు. పల్‌రెడ్డి రాంరెడ్డి, నరసింహారెడ్డి, ఫౌండేషన్ తరపున విద్యార్థులకు స్టడీ కిట్లు బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శంకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నల్గొండ మున్సిపాలిటీ ఘనత

## స్వచ్ఛ వాయు సర్వేక్షన్‌లో దేశంలో రెండో స్థానం

*నల్లగొండ 03 (ప్రభాతవార్త)*

పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎంసిఏపి) కింద నిర్వహించబడిన స్వచ్ఛ్ వాయు సర్వేక్షణ్ 2024లో నల్గొండ మున్సిపాలిటీ అత్యుత్తమ పనితీరు కనబరిచి దేశంలోనే రెండో స్థానంలో నిలిచి ఘనత సాధించింది. ఎంసిఏపి డైరెక్టర్ డా.ప్రశాంత్ మార్గదర్శకాలకు అనుగుణంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి 131 నగరాలు స్వీయ-అంచనా నివేదికలు సమర్పించగా వాటిని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) మూల్యాంకనం చేసింది. ఈ మూల్యాంకనంలో నల్గొండ మున్సిపాలిటీ అత్యుత్తమ పనితీరు కనబరిచిన మున్సిపాలిటీలో ఒకటిగా ఎంపిక చేయడమే కాకుండా స్వచ్ఛ్ వాయు సర్వేక్షణ్ 2024లో రెండవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఈ నెల 7వ తేదిన రాజస్థాన్‌లోని జైపూర్ ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న స్వచ్ఛ్ వాయు దివస్ 2024 సందర్భంగా నల్గొండ మున్సిపాలిటీకి పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి, రాజస్థాన్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు పురస్కారాన్ని అందుకోనున్నారు.

# బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

బిసి యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలే దీపెందర్

*నల్లగొండ 03 (ప్రభాతవార్త)*



రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నందున రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల దీపెందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో, కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన హామీ ఇచ్చినందున తక్షణమే సమగ్ర కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేసి కులగణన చేపట్టడానికి రూ.150 కోట్ల బడ్జెట్‌ను కూడా విడుదల చేసిందని గుర్తు చేశారు. కులగణన చేపట్టి బిజి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతనే గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. కులగణన లేకుండా బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బిసిలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం రావాలంటే జనాభా ధమాషా ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ఆయన కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేవని కాని తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం మూలంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గాయన్నారు. బిసిలకు అన్యాయం చేసిన పాపానికి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి బిసి కులగణన చేసి బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని బిసిలు విశ్వసించి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ లిస్టు ఆధారంగా అదేవిధంగా ఇతరత్రా లెక్కల ఆధారంగా ఎన్నికలకు వెళ్తే న్యాయపరమైన చిక్కులు ఏర్పడి బిసి రిజర్వేషన్లు శాశ్వతంగా పెంచకపోయే ప్రమాదం ఉందన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచాలంటే శాస్త్రీయబద్దంగా బిసి కులాల లెక్కలు తీయాల్సిందేనని ఇందుకు ఒకటి రెండు నెలల్లోనే బిసి కులగణన మొత్తం చేసే అవకాశం ఉందని తెలిపారు. బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలు ఓటు అనే ఆయుధంతో సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, అనిల్ చెర్రి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీను



**కట్టంగూర్, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త** ఈనెల 7వ తేదీనుంచి జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతోపాటు,శాంతి సంఘం సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీను మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం మందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్లైన్లో వివరాలు పొందుపరిచి దరఖాస్తులను సంబంధిత పోలీస్‌స్టేషన్లో అందించాలన్నారు. పారు. మండపం ఏర్పాటు చేసే స్థలంకోసం సంబంధిత శాఖలవారితో అనుమతులు తీసుకోవాలని, గణేష్ మండలపాలకోసం విద్యుత్ శాఖవారి అనుమతితో కనెక్షన్ తీసుకోవాలని,షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు. మండపాల నిర్వాహకులు మండలపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించేవారి వివరాలు, ఫోన్‌నంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్‌నకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మండలపాలను ఏర్పాటు చేసుకోవాలని,అధికశబ్ద కాలుష్యం చేసే స్పీకర్లు నిషేధమని, మండపాల వద్ద రాత్రి 10 గంటలవరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలన్నారు. గణేష్ మండపాల ప్రదేశంలో నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. మండపాల వద్ద 24 గంటలు వాలంటీర్ ఉండేలా చూడాలని, భక్తుల సౌకర్యంకోసం వాలంటీర్లను నియమించాలని, మండపాల వద్ద మద్యం, అసభ్యకర నృత్యాలు, అన్య మతస్తులను కించపరిచే విధంగా చేయడంవంటివి చేయవద్దని ఎస్ఐ సూచించారు. భారత రాజ్యాంలో ఆర్టికల్ ప్రకారం అన్ని మతాలకు స్వేచ్ఛ ఉందన్నారు.పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో సంతకం చేస్తారన్నారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగేలా డిజెలు వాడవద్దని విద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు, ప్రార్థన మందిరాలకు ఇబ్బంది కలగకుండా స్పీకర్ బాక్స్‌లను వినియోగించుకోవాలని ఎస్ఐ శ్రీను సూచించారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు మాజీద్‌బాబా, మెకానిక్ బాబా, యర్కల శేఖర్‌గౌడ్, జాఫర్‌ఖాన్, చెరుకు సాయిరామ్, లింగారెడ్డి, అబ్దుల్, బోయపల్లి యల్లయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా ప్రధాన రహదారి

..పట్టించుకునేవారేరీ....

..నడి రోడ్డులో పెద్ద గుంత,పక్కనే విద్యుత్ నియంత్రిక

..పొంచిఉన్న ప్రమాదం

సింగారెడ్డిపాలెం డబుల్ బెడ్‌రూం సముదాయంవద్ద ఏర్పడ్డ భారీ గుంత

*పెన్‌పహాడ్,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

దురాజ్‌పల్లినుండి గరిడేపల్లి వరకు మండలం మీదుగా ఉన్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది.మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై 7 నెలల క్రితం ఏర్పడిన గుంతలు క్రమక్రమంగా వాహనాల రాకపోకల వల్ల పెద్దగా మారి వాహనదారులకు ప్రమాదకరంగా దర్శన మిస్తున్నాయి.ఇటీవల ఒకమారు ప్యాచ్ వర్క్ చేయగా,అది ఒక నెల కూడా నిలవ లేకపోవడం గమనించదగ్గ విషయం. ఇటు మిర్యాలగూడనుండి, అటు హుజూర్‌నగర్‌నుడి వచ్చే ప్రయాణికులు ,వాహన చోదకులు జిల్లా కేంద్రానికి ,విజయవాడ హైవేకు వెళ్లాలంటే మండల కేంద్రంగుండా వెళ్లాల్సిందే. అటువంటి ప్రధాన రహదారిపైన ఎక్కడపడితే అక్కడ పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు చుక్కలు చూపెడుతున్నాయి.తెలియని వ్యక్తులు ఈ రహదారిగుండా ప్రయాణిస్తే అక్కడ గుంత ఉందన్న విషయం తెలియక అకస్మాత్తుగా చూసి వాహనాన్ని కంట్రోల్ చేయలేక ఆ గుంతల్లో ఎగిరిపడి నరకయాతన అనుభవిస్తున్నారు. సింగారెడ్డిపాలెం డబుల్ బెడ్రూం సముదాయం వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడ్డ పెద్ద గుంతలో ఇటీవల దోసపహాడ్‌కు చెందిన వ్యక్తి గుంత కనిపించక అందులో పడి తీవ్ర గాయాలపాలయ్యారు.అదేవిధంగా అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి.గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈ గుంతలు మరింత పెద్దగా మారి ప్రయాణికులు అనేక ప్రమాదాలకు లోనవుతున్నారు.మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ముందు రహదారిపై పెద్ద గోతులమయంగా మారింది.పక్కనే విద్యుత్ నియంత్రిక ఉండటంతో మరో పెద్ద ప్రమాదం పొంచి ఉన్నది. రహదారి గుంతలపై పలుమార్లు వార్త కథనాలు ప్రచురితమైనా అధికారుల్లో మాoత చలనం కనిపించడంలేదు.ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితేగాని అధికారులు కదలరేమోనని వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని మండల ప్రజలు ,వాహనదారులు కోరుతున్నారు.



# ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలి





**...అధికారులను ఆదేశించిన కలెక్టర్ నారాయణరెడ్డి**

**చండూరు,3సెప్టెంబర్,ప్రభాతవార్త:** నూటికి నూరుశాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన నల్లగొండ జిల్లా చండూరు మున్సి పాలిటీలో మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో కలిసి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ పరిధిలోపాటు చండూరు మండలంలో చేపట్టిన పనులు ,ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయితీమొదలుకొని మున్సిపల్ స్థాయి అధికారులంతా సక్రమంగా పని చేయాలని ,విద్య,వైద్యంపై ఎక్కువ దృష్టి సారించాలని, ప్రజలకు కనీస అవసరాలైన త్రాగునీరు. రోడ్లు పారిశుధ్యం,ధరణి ,తదితర సేవలను సక్రమంగా అందించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఆయా అంశాలపై నిర్వ హించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణంలోభాగంగా ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా స్థలాలను చూడాలని, మండలంలోని సబ్ సెంటర్‌లను సరైన ప్రాంతంలో నిర్మించేందకు వెంటనే స్థలాలను చూడాలని ,ఇందుకు అవసరమైన అంచనాలను రూపొందించి పంపాలన్నారు.గ్రామస్థాయిలో ఎఎన్ఎంలు,ఆశలు జర్వకేసులు నమోదైన గ్రామాలలో మరోసారి సర్వే చేయాలని ,పంచాయతీ కార్యదర్శులు సానిటేషన్ , త్రాగు నీటిపై దృష్టి సారించాలని ఆదేశించారు.విద్యపై జరిగిన సమీక్షలో భాగంగా ఉన్నత పాఠశాలతోపాటు మరో రెండు పాఠశాలలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి ఎంపిక చేసిన పాఠశాలలో కనీస సౌకర్యాలు,క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి చండూరు హైస్కూల్‌పైఎక్కువ దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పడిపోకుండా చూడాలని ఆదేశించారు. అంతకుముందు ఆయన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఉన్నత పాఠశాలలో బాలికల టాయిలెట్స్ కోసం అంచనాలు రూపొందించి పంపాలన్నారు.ఎమ్మెల్యే రాజ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రు లలో ప్రసవాల సంఖ్య పెంచాలని, చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా పెంచేందుకు చర్యలు తీసు కుంటామన్నారు. మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పక్కా భవన నిర్మాణాలకు స్థలాలను చూడాలన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న పరీక్షలు, సౌకర్యాలు,తదితర అంశాలను వైద్యాధికారి డాక్టర్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెడ్పీహెచ్‌ను సందర్శించి ఇంటర్‌వరకు విద్యను అభ్యసించడానికి 30 గదుల భవన నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.కెజిబివి పాఠశాల విద్యార్థుల టాయిలెట్ సౌకర్యాలను సమీక్షించారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ వివాదాలు ఆర్డీవో ,తహసీల్దార్ పరిధిలోనే పరిష్కరించాలని, కోర్టుదాకా వెళ్లకుండా చూడాలని సూచించారు. పారిశుధ్యం ,పంచాయతీ కార్యదర్శుల కొరత తదితర విషయాలపై మున్సిపల్ కమీషనర్‌ను తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, రెసిడెన్సియల్ పాఠశాలలు ,గృహాలు, పిహెచ్‌సి ,ఉప ఆరోగ్య కేంద్రాలలో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా,విద్యుత్ సరఫరా లోపం లేకుండా తగిన చర్యలు తీసు కోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రమణ్యం, ప్రజారోగ్య ఈఈ సత్యనారాయణ,మున్సిపల్ కమీషనర్ , స్థానిక తహసీల్దార్, వివిద శాఖల అధికారులు ,మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

# వామ్మో మర్రిగూడ మండల కేంద్రంలో ఇరుక్కున్నారా...ఆగమే

*మర్రిగూడ,3సెప్టెంబర్,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండల కేంద్ర్కం ప్రధాన రహదారి పేరు వింటేనే భారీ వాహన ఛోదకులకు ,చిన్నతరహా వాహన చోధకులకు వామ్మో అంటూ గుండెదడ మొదలవుతుంది. ఎదురెదురుగా రెండు భారీ,చిన్న తరహా వాహనాలు వచ్చాయంటే దిక్కుతోచని పరిస్థితిల్లో వాహన చోదకులు బిక్కుబిక్కుమంటారు.వివరాల్లోకి వెళితే మర్రిగూడ మండలంనుండి బస్టాండ్ వెళ్లే దారిలో కనీసం 400మీటర్ల పొడవునా ఇరుకు రోడ్డు తీవ్ర ఇబ్బందులను గురి చేస్తుంది. వ్యాపార, వాణిజ్య సంస్థల ముందు కొనుగోలుదారులకు కనీసం పార్కింగ్ లేకపోవడంతో ప్రజలునానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంతమంది సర్పంచులు ఎంపిటిసిలు సంబందిత అధికారులు మారినా ఈ మర్రిగూడ మండల కేంద్రంలో రోడ్డు పరిస్థితి మారక ఈ రోడ్డు దుస్థితి కడు దీనంగా మారిన వైనం అధికారులకు ,అభివృద్ధికి ఆమడ దూరంలోనే మిగిలిపోయింది.అందుకుతోడుగా ఓ ప్రైవేట్ బ్యాంకు ముందు ఇటీవల వందలకొద్ది వాహనాలు పార్కింగ్ చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర



తలనొప్పిగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు.రెండు భారీ ,చిన్న తరహా వాహనాలు ఎదురెదురుగా ప్రయాణం చేయాలంటే వాహన చోదకులకు ఇబ్బందులను ఎదుర్కొనే ప్రయాణికుల సౌకర్యార్థం సంబందిత అధికారులు తక్షణ చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని మర్రిగూడ గ్రామస్తులు మండల ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఏకాగ్రత, క్రమశిక్షణపై శిక్షణ

**...సిడిపివో వెంకటమ్మ**

*చండూరు,3సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల అంగన్వాడీ కేంద్రంలోగల చిన్నారులకు రీడ్ ఏ దాన్ కార్యక్రమంలో భాగంగా ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆసక్తి, వరుసక క్రమం,నైపుణ్యాలతో పిల్లల్లో క్రమశిక్షణ భావం పెరుగుతుందని అంగన్వాడీ సిడిపివో వెంకటమ్మ అన్నారు.30 నిముషాలపాటు ప్రణాళితో,కమ్యూనిటీతో కథ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కేదారి, జగదీశ్వరి, అనంతుల సునీత, రాపోలు సునీత, ఆయాలు సరస్వతి,సంధ్య,మునిషా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మునుగోడు వార్త

# రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలు

*మర్రిగూడ,3సెప్టెంబర్,ప్రభాతవార్త:*



ఈ నెల 1వ తేదీనుండి 30వ తేదీవరకు రాష్ట్రీయ పోషణ్ మాసం నిర్వహణ జరుగుతోంది.ఇందులో భాగంగా అంగన్వాడీ ఆధ్వర్యంలో మంగళ వారం తిరుగండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసం జరిగింది. చిన్నారుల పెరుగుదలను పర్యవేక్షించి తల్లులకు అనుబంధ ఆహారంపై అవగాహన కల్పించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,ఆ తరువాత అనుబంధ ఆహారం అందించాలని తల్లులకు వివరించారు. అనంతరం మగ్గురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిం చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ యశోద,డిటి తారకరామన్,అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి,నిర్మల, ఆయా అబ్బమ్మ,తల్లులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాల పంపిణి

*మర్రిగూడ,3సెప్టెంబర్,ప్రభాతవార్త:*



యూత్‌ఫర్ సేవ సౌజన్యంతో బిజెపి నాయకులు జెల్లాకుల సైదులు ఆధ్వర్యంలో సరంపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉమంగళవారం స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు,పెన్నులు పెన్సిల్స్ ,స్కేల్స్ తదితర స్టేషనరీ సామాన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాద్యాయులు బొడ్డు శంకర్, బిజెపి నాయకులు నారగోని యాదగిరి,అంబోతు భాస్కర్,పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టు వద్ద ఎమ్మెల్యేల పూజలు

*డిండి, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు వద్ద మంగళవారం రోజున దేవరకొండ, అచ్చంపేట ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, చిక్కుడు వంశీకృష్ణలు ప్రాజెక్టు వద్ద జల పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వరుణుడు కరుణించి గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దుందుభి వాగు వరద పోటెత్తి డిండి ప్రాజెక్టులో 17 ఫీట్ల వద్ద ఉన్న ప్రాజెక్టులోకి ఒకేరోజులో 36 ఫీట్లు అడుగులోకి నీటిమట్టం చేరిందన్నారు. దీంతో ప్రాజెక్టు అలుగు పోయడం ద్వారా ఆయకట్టు కింద ఉన్న రైతులు మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, ముత్యాల సర్వయ్య, డిండి మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న,ఋషిపాక వెంకటయ్య, బాలయ్య, ఎంఎ ఖలీం, వావిల్ల సలయ్య, పోలం లక్ష్మణ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పత్తి రైతులు జాగ్రత్త వహించాలి

*నకిరేకల్ 03 ప్రభాతవార్త*

వర్షం కురిసిన ప్రాంతాలలో నీళ్ళ నిలబడిన పత్తి చేనుల నుండి ముందుగా మురుగు నీటిని తీసివేయాలి. రాబోవు మూడు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 రోజుల మరియు 40 రోజుల వయసున్న పంటకు మొక్కల మొదళ్లలో 7-10 సెం.మీ దూరంలో పాదులు తీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పవలెను. ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను నివారించుటకు 3 గ్రా.



కాపర్-అక్సీ-క్లోరైడ్ లేదా 2 గ్రా. కార్బెండజిమ్ + మ్యాంకోజెట్ శిలీంద్ర నాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పత్తి పంటలో వచ్చే గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి (2 నుండి 3 ఆకుల దశలో ఉన్న కలుపు మొక్కలు) 2 మి.లీ క్విజలోఫాప్ ఇథైల్ + 1.25 మి.లీ. పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందులను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

# డిగ్రీలో చేరడానికి ఆఖరి అవకాశం

*నకిరేకల్ 03 ప్రభాతవార్త*

ఇంటర్ ఉత్తీర్ణులై దోస్త్‌లో అప్లై చేసి ఇప్పటి వరకు ఎక్కడా సీటు పొందని వారి కోసం అసలు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ఉండి డిగ్రీ చదివే అవకాశాన్ని కోల్పోయామే అనుకుంటున్న వారి కోసం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆఖరి అవకాశంగా ప్రవేశాల స్పెషల్ డ్రైవ్‌ను ప్రకటించింది. ఈ నెల నాలుగో తేది నుండి 9వ తేది వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య తెలిపారు. ఇంటర్మీడియట్ పాసై వివిధ కారణాల వల్ల డిగ్రీ చేయలేకపోయిన నకిరేకల్ ప్రాంత యువతి యువకులందరూ స్పెషల్ డ్రైవ్ అవకాశాన్ని వినియోగించుకోని స్థానిక డిగ్రీ కళాశాలలో బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ కోర్సులలో చేరవచ్చునని విద్యార్థులు తమకు ఇష్టమైన ఏ మూడు సబ్జెక్టులనైన ఎంచుకోని డిగ్రీ విజయవంతంగా పూర్తి చేయవచ్చని ప్రధానాచార్యులు అన్నారు. ఇటీవల జరిగిన బదిలీలలో కళాశాలకు అనుభవజ్ఞులైన రెగ్యులర్ అధ్యాపకులు వచ్చారని ఉన్నత ప్రమాణాలతో



కూడిన బోధన జరుగుతుందని డిగ్రీ అనంతరం తప్పనిసరిగా ప్రతి విద్యార్థి ఏదో ఒక ఉపాధిని పొందే దిశగా ప్రణాళికతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్‌లో పకడ్బందిగా శిక్షణ ఇస్తున్నామని ఈ స్పెషల్ డ్రైవ్‌లో నకిరేకల్ పట్టణంలోనే కాకుండా ఆయా గ్రామాల్లోని ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ డిగ్రీలో చేరేందుకు తమ వంతుగా తల్లి దండ్రులు, విద్యా వంతులు, ప్రజాప్రతినిధులు కళాశాలకు సహాయ సహకారాలు అందించాలని ప్రధానాచార్యులు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ డ్రైవ్ ప్రవేశాల రిజిస్ట్రేషన్ మరియు ఆప్షన్స్ పెట్టడం కోసం కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డా.బెల్లి యాదయ్య చెప్పారు.

# దివీస్ పరిశ్రమ తోడ్పాటు అభినందనీయం

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, అహల్య అన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పేరేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు రూ. 4.73లక్షల




వ్యయంతో దివీస్ లేబరోటరీస్ లిమిటెడ్ యాజమాన్యం సమకూర్చిన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్, పాదరక్షలను మంగళవారం ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో వారు వేర్వేరుగా పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం అందజేస్తున్న ప్రోత్సాహ కాలను సద్వినియోగ పర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ రజిత, ప్రధానోపాధ్యాయులు గరిషె అంజయ్య, పరిశ్రమ ప్రతినిధులు జి. వెంకటేశ్వర్లు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

*చిట్యాల, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా అన్నారు. మంగళవారం పోషణ అభియాన్ పోషణ మాసంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ సెంటర్ మొదటి సెంటర్‌లో పోషణ మాసం భాగంలో మాట్లాడుతూ పోషకాహారం ప్రతి గర్భిణి బాలింతా చిన్న పిల్లలు పోషక విలువలు ఉన్న ఆకుకూరలు, పండ్లు పాలు, గుడ్లు, చేపలు మొలకెత్తిని గింజలు రాగులు, జొన్నలు ప్రతినిత్యం తీసుకునే ఆహారంలో ఉండేలా చూసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరిత, భవితస్కూల్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ దాడి ఆరుణ, ఎన్.అపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, వరమ్మ, పుష్పలత పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని అంగన్వాడీ టీచర్ గంట ధనమ్మ సూచించారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 3లో మంగళవారం పోషణ అభియాన్ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారికి ఆమె పోషకాహారంపై అవగాహన కల్పించి మాట్లా డారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారుల్లో పోష కాహార లోపం తగ్గించడానికి ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పులు, పాలు, ఉడికించిన కోడిగుడ్లు తీసుకోవాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం స్వామి, సాయి, మహేష్, అంగన్వాడీ ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






# మూసీ ప్రాజెక్టు సమాచారం

*కేతేపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్లగొండ లో నాగార్జునసాగర్ తర్వాత రెండవ పెద్దదైన మూసీ ప్రాజెక్టు వివరాలు మంగళవారం సాయంత్రం వరకు ఈ విధంగా ఉన్నాయి. మూసీ ప్రాజెక్టు వాటర్ లెవల్ 645 ఫీట్లు కాగా 642.20 ఫీట్లు నీరు నిల్వ ఉన్నది. రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 4.46 టియంసిలు కాగా ప్రస్తుతం 3.74 టియంసిల నీరు వచ్చి చేరింది. అవుట్ ఫ్లో మొత్తం 1244, ఇన్‌ఫ్లో 6277.

# శాంతమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ 03 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు యానాల మోహన్‌రెడ్డి సతీమణి యానాల శాంతమ్మ దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంబయ్య, దైద రవిందర్, యాతాకుల అంజయ్య, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కొండ జానయ్య గౌడ్, పాపిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సూర్యకుమార్, కొండయ్య గౌడ్, వెంకన్న గౌడ్, రాజు, వెంకట నరసింహ, భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆమయమ్మ మృతదేహానికి నివాళులర్పించిన గాజుల సుకన్య

*నకిరేకల్ 03 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లపురెడ్డి యాదగిరి రెడ్డి అత్త ఆమయమ్మ మృతి చెందడంతో వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్.

# హరీష్‌రావు కారుపై దాడి హేయమైన చర్య

*చిట్యాల, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లాలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించడానికి వెళ్ళిన తెలంగాణ మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత తన్నీరు హరీష్‌రావు కార్‌పై కొందరు వ్యక్తులు దాడి చేయడం హేయమైన చర్యని చిట్యాల మండల టిఆర్ఎస్ నాయకుడు కందాటి రమేష్‌రెడ్డి అన్నారు. ఈ దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.

# డిజె ఓనర్స్ యూనియన్ నూతన కమిటి ఎన్నిక



**దేవరకొండ, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** డిజె ఓనర్స్ యూనియన్ నూతన కమిటిని మంగళవారం పట్టణంలో సమావేశంలో ఏర్పాటు చేసుకొని యూనియన్ సభ్యులు అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులుగా పగిడిమర్రి నాగరాజు, నేనావత్ వెంకన్న, ఉపాధ్యక్షులుగా చాట్ల ప్రశాంత్, కొర్ర మంగులాల్, నేనావత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అందుగుల సైదులు, కోశాధికారిగా జెల్ల హరీష్, కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం

**- చౌటపల్లి, మఠంపల్లి చెరువుల గండ్లు పరిశీలించిన మంత్రి ఉత్తమ్**

**- చెరువు కట్టలకు వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులకు ఆదేశం**

**- భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

*మఠంపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*





గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు మఠంపల్లి మండలంలో పలు చెరువులకు గండ్లు పడి పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోవడంతో మంగళవారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి మండలంలోని చౌటపల్లి, మఠంపల్లి, రఘునాధపాలెం, గుండ్లపల్లి, చెన్నాయిపాలెం, వర్దాపురం గ్రామాలలో చెరువు కట్ ్లలను, నిరాశ్రయులైన నిరుపేదలను, పంట నష్టపోయిన రైతులను పరామరి ్శంచారు. ముందు గా మఠంపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వరదల వల్ల నిరాశ్రయులైన నిరుపేదలకు పక్షం రోజులకు సరిపడు నిత్యావసరాలైన బియ్య ం, పప్పు, నూనెలు వంట సామాగ్రిని అందజేశారు. చెరువు కట్ట తెగి నీళ్ల ఇండ్లలోకి రావడం జరిగిందని, దీంతో ఇండ్లలోని బియ్యం, వస్తువులు పూర్తిగా తడిచిపోయి నిరాశ్రయులైనామని చెప్పడంతో ప్రతి ఒక్కరికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచా ్చరు. రైలు కట్టకు నీళ్ల వెళ్లేందుకు కానాలు లేకపోవడం వల్లనే గ్రామం మీదకు వరద వచ్చిందని చెప్పగా కానాలను పరిశీలించాలని రైల్వే అధికారులకు సూచించారు. ముందుగా చౌటపల్లి గ్రామానికి చేరుకొని మాజీ జడ్పీటిసి సింగారపు అరుణ సైదులు ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని అల్పాహారం స్వీకరించారు. మేళ్లచెరువు రోడ్డులో చౌటపల్లి చెరువు కట్ట తెగి మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతుకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం రఘునాధపాలెం గ్రామం లో బోటి మీదకు వెళ్లే బూరవాగు వద్ద పర్యటించి ఇండ్లలోకి నీళ్ల చేరి నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాల వల్ల దెబ్బ తిన్న కాలువలు, రోడ్లు, చెరువులకు వెంటనే మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. గుండ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌ను సందర్శించి పులిచింతల ముంపు ప్రాంతమైన గుండ్లపల్లికి ఎంత వరద వచ్చినా మునగకుండా ఎత్తులో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని, మఠంపల్లి నుండి గుండ్లపల్లి వరకు డబుల్ రోడ్డు వేశామన్నారు. గుండ్లపల్లి ఎత్తిపోతల పథకం నుండి ఎక్కువ మొత్తంలో నీళ్లు ఎత్తిపోయాలని ఇరిగేషన్ అధికారులకు సూచి ంచారు. మండల కేంద్రంలోని మామిళ్ల చెరువు కట్ట తెగిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు, కట్టను పరిశీలించేందుకు రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో 5 కిలోమీటర్లు ట్రాక్టర్ మీద వెళ్లి చెరువు కట్టను పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మఠంపలి ్ల-జాన్‌పహాడ్ రోడ్డులో వర్ధాపురం వద్ద పంట కాలువ వరదలతో రోడ్డు పూర్తిగా తెగిపోవడంతో పంటలకు నష్టం చేకూరడంతో పరిహారం చెల్లిసా ్తమన్నారు. చెన్నాయిపాలెం, అలింగాపురం రోడ్డులో చెన్నాయిపాలెం బ్రిడ్జి వద్ద తెగిన రోడ్డును పరిశీలించారు. పంటలు నష్టపోయినప్రతి రైతుకు ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. రాష్ట్రంలో మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, మ ంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు క్షే త్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండటం వల ్ల భారీ ప్రమాదం తపి ్పందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు డ్యాంల పూడిక, భద్రతపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ సెగ్మెంటేషన్ మేనేజ్‌మెంట్ పాలసిని రూపొందించి పలు రాష్ట్రాలకు సూచనలు చేసిందని, మన రాష్ట్రంలో కూడా డ్యాంల పూడికతీత పనులకు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సబ్ క్యాబినెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, 10 రోజుల్లో నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ మంగ, ప్రజా ప్రతినిధులు, ఆర్ అండ్‌బి అదికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వేలం వేస్తూ సివిల్ కోర్టు ఉత్తర్వులు




*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

ఒక కేసు విషయంలో కోర్టు తీర్పును అమలు చేయని కారణంగా హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 100 గజాల స్థలాన్ని వేలం వేయాల ని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ కోరు ్ట న్యాయమూర్తి జిట్టా శ్యాంకుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగార ం గ్రామానికి చెందిన ముడెం రాయపురెడ్డికి సర్వేనెం.356లో 4-20 కుంటల వ్యవసాయభూమి, చక్కెర రోశమ్మకు 357లో 25 కుంటల భూమిఉండగా 1985లో అప్పటి ప్రభుత్వం నిరుపేదల ఇండ్ల కోసం భూసేకరణ చేసి సదరు భూమిని స్వాధీనం చేసుకొని ఎకరానికి రూ.10 వేలు చెల్లించేందుకు సిద్దపడగా బాదిత రైతులు ఈ విషయంలో భూసేకరణ పరిహార ట్రిబ్యునల్ మిర్యాలగూడ కోర్టులో కేసు వేయగా న్యాయస్థానం ఎకరానికి రూ.17,500లు చెల్లించాలనిఅలాగే ఒక సంవత్సరానికి 9శాతం వడ్డీ, ఆ తర్వాత కాలానికి 15శాతం వడ్డీతో బాధిత రైతులకు చెల్లించాలని, అంతేగాకుండా రైతులను ఇబ ్బందులకు గురి చేసి నందుకు అదనంగా 30శాతం నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇవ ్వగా ఈ తీర్పును సవాల్ చేస్తూ అప్పటి ఎంఆర్‌వో హైకోర్టులో కేసు వేయగా హైకోర్టు అప్పీల్ ను కొట్టి వేయడంతో తిరిగి నష్ట పరిహారం కోసం బాదిత రైతులు 2014లో తిరిగి మిర్యాలగూడ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంలో హుజూర్ నగర్‌కు సివిల్ జడ్జి కోర్టు రాగా సదరు కేసును హుజూర్‌నగర్‌కు బదిలీ చేయగా ఈ కేసులో తాజాగా 100 గజాల స్థలాన్ని జప్తు చేయాలని జడ్జి ఉత్తర్వులు ఇచా ్చరు. ఈ కేసులో బాధితులకు గతంలో కొంత మొత్తం చెల్లించగా ప్రస్తుతం రూ.4, 46,448లు ఇవ్వాల్సి ఉంది. ఈ విషయంలో 100 గజాలు హద్దులు ఏర్పా టు చేసి మ్యాప్‌ను కోర్టుకు సమర్పించవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ స్థలం విషయంలో బైలిఫ్ నివేదిక అందిన తర్వాత బహిరంగ వేలం వేసి వచ్చిన మొత్తా న్ని బాధిత రైతులకు అందజేయనున్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

**- గురుకుల పాఠశాల విద్యార్థులు సమయ పాలన మార్చాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ పోరు యాత్ర ఎస్ఎఫ్ఐ చండూరులో ప్రారంభమై కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చేరుకోవడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ యాత్రను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఏడు గంటలకు పాఠశాల సమయం పెట్టడం వల్ల విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక బాతురూంల ముందు బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఒక్కొక్క గురుకులాల్లో 600మంది విద్యార్థులు ఉంటారు. అంత పొద్దుగాల వంట చేయడం చాలా ఇబ్బందికరంగా మారుతున్నట్లు పరిస్థితి ఉన్నది. కావున తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల సెక్రటరీలు తక్షణమే సమయపాలనపై పునరాలోచించి మార్చాలిందిగా కోరుతున్నాం. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని కోరారు. ఈ యాత్ర ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తులో పాలక ప్రభుత్వాలపైన బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, జిల్లా ఉపాధ్యాక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, కుర్ర సైదా, బుడిగ వెంకటేష్, కోరే రమేష్,ముస్కు రవీందర్, జగన్, వీరన్న, సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్, సంపత్, నవదీప్, ప్రవీణ్, న్యూమాన్, ఇద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే డిగ్రీ కళాశాల తరలింపు నిలిపివేయాలి

## -బీజేపీ యువ మోర్చా బీజేవైఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతి



భువనగిరి రూరల్,ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలను రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరుకు తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మంగళవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లా నుండి ప్రభుత్వ విద్యాసంస్థలను తరలించే ప్రయత్నం జరుగుతుండగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇకనైనా నిద్ర మత్తును వీడి నియోజకవర్గంలో విద్యారంగంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. డిగ్రీ కళాశాల తరలింపు వెంటనే నిలిపివేయాలని, లేనియెడల సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించడానికి బీజేవైఎం కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బూరుగు మణికంఠ, మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, పల్లెపాటి వేణుగోపాల్, రాళ్లబండి కృష్ణ చారి, కానుకుంట్ల రమేష్, కొలిచేలిమ మల్లికార్జున్, భువనగిరి సిద్ధు గౌడ్, నూనె బాలకృష్ణ, బొజ్జ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని నిలబెట్టే సమయం నుండి నిమజ్జనం దాకా బాధ్యతాయుతంగా ఉండాలి

## -అధికారులు, ఉత్సవ కమిటీ సమావేశంలో తహసిల్దార్, ఎంపీడీవోలు



రాజాపేట ప్రభాతవార్త: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిలబెట్టే సమయం నుండి నిమజ్జనం అయ్యేవరకు అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా ఉండాలని తహసిల్దార్ దామోదర్; ఎంపీడీవో నాగవేణిలు కోరారు. మంగళవారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీసు పంచాయతీ సెక్రటరీలు, ప్రత్యేక అధికారులు, విద్యుత్తు వైద్య, రెవెన్యూ, అంగన్వాడీ, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తగు సూచనలు సలహాలు స్వీకరించి తెలియజేశారు. మంటప నిర్మాణం స్థలం యజమాని అనుమతి తీసుకోవాలని, రోడ్డుకు అడ్డంగా ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలిగే విధంగా నిర్మాణాలు ఉండొద్దని, విద్యుత్తు సరఫరా విషయంలో పూర్తిగా జాగ్రత్తలు తీసుకోవాలని, వినాయకుడి వద్ద ఏర్పాటు చేసే దీపం విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. వినాయకుని సైజు, నిమజ్జనం తేదీని అదేవిధంగా నిమజ్జనం చేసే ప్రాంతాన్ని, వాహనము, డ్రైవర్ వివరాలను తప్పకుండా తెలియజేయాలన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయవద్దని రాత్రి పది గంటలలోగా మైకులను బంద్ చేయాలని, ప్రజలకు ఇతర మతస్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, రాత్రి 11 గంటలలోగా నిమజ్జనం పూర్తి కావాలని సూచించారు. అనుబంధ శాఖల అధికారులు పోలీసు వారు పూర్తిగా పర్యవేక్షణ చేయాలన్నారు. వినాయకుని ఏర్పాటు విషయంలో అనుమతి పొందాలని సూచించారు. పోటా పోటీగా కాకుండా భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. రాత్రివేళ మంటపం వద్ద పేకాట ఆడడం, మద్యం సేవించడం, లక్కీ డ్రాలు ఏర్పాటు చేయడం లాంటి వివిధ అప్రజా స్వామిక కార్యక్రమాలను చేపట్టవద్దని తెలియజేశారు. ఇతరులకు ఇతర మతస్తులకు ఇబ్బందులు కలగకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలను సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. తొమ్మిది రోజులలోగా లేదా 11 రోజులలోగా తప్పకుండా నిమజ్జనం చేయాలని, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని పోలీసు కేసులను ఎదుర్కోవద్దని తహసిల్దార్ ఎంపీడీవో సూచించారు. ఈ నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఆర్ఐలు సలీం, రమేష్, అంగన్వాడీ సూపర్వైజర్ రమణ కుమారి, విద్యుత్తు ఏఈ చంద్రశేఖర్, వైద్యశాఖ నుండి ఉపేందర్, ఏపీఎస్ నరసింహ, శ్రీ రామకృష్ణ సాయి మందిరం నవరాత్రి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లిలో తాగునీటి కోసం నిరసన ధర్నా

**-జిపి ఎదుట, రాస్తారోకో చేసి ఆందోళన చేసిన గ్రామస్తులు**

**-సెక్రెటరీ, సిబ్బంది, ప్రత్యేక అధికారులపై తీవ్ర విమర్శలు**

**-రోగాల బారిన పడుతున్న మిషన్ భగీరథ నీరు మాకొద్దంటూ ప్రజల విన్నపం**

రాజాపేట ప్రభాతవార్త: రెండు నెలలుగా కలుషిత నీరు సరఫరా మూడు రోజులుగా తాగునీటి సరఫరా లేకుండా తమను అనేక ఇబ్బందులు పెడుతూ అడిగితే ఆగ్రహిస్తూ కష్టాలపాలు చేస్తున్నారంటూ రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ప్రజలు తమ ఆక్రోశాన్ని వెళ్ళగక్కారు. మంగళవారం అనహావానికి లోనైనా మహిళలు ఆగ్రహిస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూ ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి కార్యాలయం ముందు ఖాళీ బిందెలను పెట్టి బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి, సిబ్బంది, ప్రత్యేక అధికారి సాయి చైతన్యలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అదే సమయంలో రోడ్డుపై బైఠాయించి ఖాళీ బిందెలతో నినాదాలు చేశారు. బస్సులను ఇతర వాహనాలను వెళ్లకుండా అడ్డుకున్నారు. నీటి సమస్య అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఉందని వారు ఆరోపించారు. నల్లాల ద్వారా వస్తున్న నీరు కూడా కలుషితంగా ఉందన్నారు. దీంతో తాము రోగాల బారిన పడుతున్నామంటూ ఆరోపించారు. తమను మనుషులుగా చూడడం లేదని సమస్యను చెప్పిన పట్టించుకోవడం లేదని అదేమిటి అని ప్రశ్నిస్తే ఆగ్రహిస్తున్నారు అంటూ తీవ్రంగా స్పందించారు. ఈ విషయంపై గ్రామంలో అశాంతి వాతావరణం నెలకొంది. పరిస్థితుల విషయం ఏమించక ముందే రాబిట్ చర్యలు తీసుకోవాలంటూ కొందరు గ్రామస్తులు హెచ్చరించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కార్యదర్శిలు స్పందించి గ్రామంలో ఉన్న నీటి బోరును వాడకంలోకి తీసుకువచ్చేలా తాత్కాలికంగా పైపులను రిపేర్ చేశారు. దీంతో తాత్కాలికంగా సమస్య సద్దుమణిగింది.



**-గ్రామాన్ని సందర్శించిన ఆర్‌డబ్ల్యూఎస్‌డీఈ బృందం :**

విషయం తెలిసి వెంటనే ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ కరుణాకర్, ఎంపీఓ కిషన్, ప్రత్యేక అధికారి సాయి చైతన్య బృందం గ్రామాన్ని సందర్శించారు. పరిస్థితిపై సెక్రటరీ జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. ఒకటిన్నర రోజులపాటు నీటి సరఫరా కాలేదని, గేట్ వాల్ రిపేర్ వల్ల ఈ ఇబ్బంది కలిగిందని జ్యోతి అధికారిని వివరించారు. కాలా గ్రామస్తులు మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీరు మురికిగా ఉంటుందని స్నానాలు చేయడం, వంట వండుకోవడం వల్ల జ్వరం దురద అనారోగ్యం కలుగుతున్నాయని తెలిపారు. మిషన్ భగీరథ నీటిని శాంపిల్ సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపనున్నట్లు డీఈ కరుణాకర్ ప్రజలను తెలిపారు. వర్షాలు పడుతున్న కారణంగా కొద్ది రోజులు ఎరుపు రంగులో నీరు వస్తుందని ప్రజలకు చెప్పారు. దీంతో గ్రామంలో తాత్కాలికంగా సమస్యకు తెరపడింది.

# బత్తుల సిద్దేశ్వర్‌ను పరామర్శించిన బిక్షమయ్య గౌడ్

గుండాల ప్రభాతవార్త:



బీసీ కులగలను తక్షణమే చేపట్టాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమంలో కూర్చొని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల సిద్దేశ్వర్‌ను గాంధీ హాస్పిటల్‌లో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. గత పది రోజులుగా బీసీల కులగణన చేపట్టాలంటూ దీక్ష కార్యక్రమంలో కూర్చున్న సిద్దేశ్వర ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సిద్దేశ్వర్‌ను పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే, చెరిపెల్లి సీతారాములు ఉన్నారు.

# మూసీ ప్రక్షాళన సదస్సును జయప్రదం చేయాలి

## -మూసీ ప్రక్షాళన-గోదావరి కృష్ణ జలాల సాధన వేదిక వాల్ పోస్టర్ విడుదల

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మూసీ ప్రక్షాళన-గోదావరి కృష్ణ జలాల సాధన వేదిక కమిటీ సభ్యులు వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ వండమడుగు నర్సింహ మాట్లాడుతూ.. గత 30, 40 సంవత్సరాల పోరాట ఫలితంగా మూసీ ప్రధాన కాలువకు అనుసంధానంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో బునాదిగాని కాలువ, భీమలింగం కాలువ, ఆసిఫ్ నగర్ కాలువ, ధర్మారెడ్డి పల్లి కాలువ, పిల్లాయిపల్లి కాలవలు ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా కాలువల నిర్మాణం నేటికీ పూర్తిస్థాయిలో నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరూ కలిసికట్టుగా ఈనెల 6వ తేదీన వలిగొండ పట్టణంలో నిర్వహిస్తున్న మూసి ప్రక్షాళన సదస్సులో పరివాహక ప్రాంత వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, మూసీ జల కాలుష్యాన్ని వ్యతిరేకించే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయ్యాల నర్సింహ, మాజీ సర్పంచ్ బొల్లేపల్లి కుమార్, పాల సంఘం మాజీ చైర్మన్ ఎదునూరి మల్లేశం, నీటి సంఘం మాజీ చైర్మన్ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, వేదిక మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి



తుర్కపల్లి ప్రభాతవార్త: సెప్టెంబర్ 9న హైదరాబాదులో నిర్వహిస్తున్న సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ ధరావత్ నరసింహ నాయక్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గిరిజన సింహ గర్జన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ నాయక్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న సింహా గర్జన కార్యక్రమానికి ప్రతి తండా నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య సంతోష్ నాయక్, చంద్ర భాను నాయక్, బాలు నాయక్, విజయ్ నాయక్, తిరుపతి నాయక్, జితేందర్ నాయక్, దూప్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రాష్ట్రస్థాయి అండర్-II బ్యాడ్మింటన్ పోటీలు

## -క్రీడల అర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయి అండర్-11 బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 4 నుండి 6వరకు నిర్వహిస్తున్నట్లు క్రీడల అర్గనైజింగ్ ప్రెసిడెంట్డాక్టర్ ప్రశాంత్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తోట రంగారావులు తెలిపారు. మంగళవారం స్థానికంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు డిఎస్ఏ ఇండోర్స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్రస్థాయి క్రీడల్లో 33 జిల్లాల నుండి200కు పైగా బాలబాలికలు పాల్గొనున్నట్లు తెలిపారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ అధ్వర్యంలో నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్అసోసియేషన్ సౌజన్యంతో మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేక్రీడాకారులకు మూడు రోజుల పాటు ఉచిత భోజన, వసతి ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఈ పోటీలకు ఎంబీఏ సభ్యులు, దాతలు,ప్రముఖులు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు చీఫ్ రెఫరీగా ఎండి సోహెల్, మ్యాచ్ కంట్రోలర్గా చంద్రశేఖర్తోపాటురాష్ట్రంలో ఎంపైర్లుగా నియమింబడిన వారు పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల అర్గనైజింగ్ వైస్ప్రెసిడెంట్ డాక్టర్ అంజయ్య, జాయింట్ సెక్రటరీ నవీన్కుమార్, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ, ఎంబీఏ సభ్యులు వనమాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమతుల అహారంపై అవగాహన

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను అర్హులైన లబ్దిదారులువినియోగించుకోవాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. రాష్ట్రీయ పోషణ్ మాసోత్స వాల్లో భాగంగా మంగళవారంస్థానిక ఇస్లాంపురం సెక్టార్లోని సుభాష్నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసం షెడ్యూల్లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించిఅంగన్వాడీ కేంద్రంలోని ఫ్రీస్కూల్బుక్స్ కథలను చిన్నారులకు వివరించి వాటిపై వారికి అసక్తి కలిగేలా అసక్తికరమైన చిత్రాలను చూపడంతోపాటు చిన్నారులకు అర్థమయ్యేలా కథలను చెప్పడం జరిగిందన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న పౌష్టికాహార ప్రాముఖ్యత,సమతుల అహారంపై లబ్దిదారులకు వివరించారు. ఈ పోషణ్ మాసోత్స వాల్లో భాగంగా నిర్థిత షెడ్యూల్ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లోకార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమాబేగం, అంగన్వాడీ టీచర్లు చిన్నమ్మ, నర్మద, లత, ఎఎన్ఎం భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ప్రసాద్కు సన్మానం

*త్రిపురారం,3సెప్టెంబర్,ప్రభాతవార్త:*

త్రిపురారం మండలం నూతన ఎస్ఐగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వై. ప్రసాద్ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్నాయక్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో తమవంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్తి భరత్రెడ్డి, ఫాక్స్ మాజి చైర్మన్ అనుముల నర్సి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అనుములవెంకట్రెడ్డి, తాజా మాజి ఉప సర్పంచ్ పిబి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## పాఠ్యంశాలను మననం చేసుకోవాలి

### జిల్లా డిఈఓ బిక్షపతి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



తరగతి గదిలో బోధించిన పాఠ్యంశాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు మననం చేసుకోవాలని జిల్లా డిఈఓ బొల్లారంబిక్షపతి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ అదర్శ పాఠశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్గైడెన్స్ పై అవగాహన కల్పించారు. సైన్స్ విద్యార్థులు పాఠ్యాంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండిగ్రాడ్యుయేషన్లో తీసుకునే కోర్సులపై ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలన్నారు. డిజిటల్ పద్దతిలో పాఠ్యబోధనఅనంతరం పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలను విద్యార్థుల చేత చదివించాలని కోరారు. ప్రతి రోజు లైబ్రరీకి ఒక పిరియడ్కేటాయించి పుస్తక పఠనంపై అసక్తి రేపాలని కోరారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యా లయంమాడ్గులపల్లి, శ్రీనివాస్నగర్ ప్రైవేట్ భవనాన్ని పరిశీలించి త్వరగా మరమ్మతులు చేపట్టాలని కోరారు. అయన వెంట ఎంఇఓబాలాజీనాయక్, ప్రిన్సి పల్ దీనసుజాత, ప్రత్యేకాధికారి పార్వతిలున్నారు.

## సి.ఎం.అర్.ఎఫ్ చెక్కులు పంపిణీ

### -ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 72మంది లబ్దిదారులకు మంజూరు అయిన రూ.18,96,500లక్షల విలువైనచెక్కులను మంగళవారం ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్రావు, తిప్పన విజయసింహారెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, వార్డు ఇంచార్జి గంగుల బిక్షంయాదవ్, మాజీ ఎంపిపిలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, బిఅర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడ వార్త

## నీటి ప్రవాహంతో తెగిపోయిన రహదారులకు మరమ్మతులు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో భారీ వర్షాలతో, వరదలతో తెగిపోయిన రహదారులను మంగళవారం రహదారుల మరమ మ్రతులను, గండి పూడ్చే కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్కుమార్ పరిశీలించారు. గ్రామ ప్రజలంతా భారీ వర్షాలకు, వరదలకు అప్రమత్తంగా ఉండాలని, పశువుల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## రామాపురంలో ముంపు ఇండ్లను పరిశీలించిన అధికారులు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



మండలంలోని రామాపుర ం గ్రామంలో భారీ వర్షాలతో వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంగి ముంపుకు గురైన వందలాది ఇండ్లను మంగళవారం అధికారులు పరిశీలించారు. ఇండ్లలో భారీగా నీరు చేరి నష్ట పోయిన కుటుంబాలతో మాట్లాడి నష ్టం జరిగిన వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలు గా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని, ఉచిత మందులను ఉపయోగించుకోవాలన్నారు. భారీ వర్షాలతో, వరదలతో, నీటి ప్రవాహంతో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో తిరునగరు గోపి, గ్రామ పంచాయితీ కార్యదర్శి మూనావత్ శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ ్బంది, మాజీ ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## వరదలో మృతి చెందిన కుటుంబాలను అదుకోవాలి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

గతం వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం కావడంతో పాటు అనేక మంది మృత్యువాత పడడం కలచివేసిందనిబంజారా ఉద్యోగుల తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ అన్నారు. మంగళవారం అయన విలేకర్లతో మాట్లాడుతూఅకస్మాత్తుగా వచ్చిన వరదలు రాష్ట్రంలోని అనేక జిల్లాలలో అస్తి, ప్రాణ నష్టాలకు గురిచేసిందన్నారు. దీంతో రాష్ట్రంలోనిఅన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఒక రోజు వేతనం విరాళంగా ఇచ్చి బాధిత కుటుంబలను అదుకోవాలని, సిఎం సహాయనిధికిఅందించాయని చెప్పారు. ప్రస్తుతం నెల వేతనం నుండి విరాళం నిధులు మినహాయించబడుతాయని, విరాళాలు ఇచ్చేందుకుబంజారా ఉద్యోగుల సంఘం స్వచ్చందంగా ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. అశ్వినిలు మృతి చెందడం బాధాకరం: ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారంతండాకు చెందిన నునావత్ మోతిరాం, అశ్వినిలు మహబాబాద్జిల్లా మరిపెడ మండలం పోరుషోత్తంమయగూడెం బ్రిడ్జి వద్ద వరదలో కొట్టుకపోడం బంజారా ఉద్యోగుల సంఘాన్ని కలిచివేసిందని సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్ అన్నారు. యువ శాస్త్రవేత్త మంచి భవిష్యత్ ఉన్న యువతి వరదలో కొట్టుకపోవడం బాధాకరమన్నారు. వారి మరణంతో పాటు మరో 18మంది వరద ఉద్భతిలో కొట్టుకపోయి మరణించడంపట్ల సంఘం విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం నాయకులు గోపి, మక్క, శ్రీను, హరి, రమేష్, లాలు, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా వంతెన

## మండల కేంద్రానికి వెళ్లాలంటే సాహసం చేయాల్సిందే

## అంచనాలకే పరిమితమైన బ్రిడ్జి

మోతె,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండలంలోని విభలాపురం ,మామిళ్లగూడెం గ్రామాల మధ్యలో ఉన్న లో లెవెల్ వంతెన ప్రమాదకరంగా ఉంది.రోడ్డుకు సరిపడా ఎత్తు బ్రిడ్జి లేకపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.నీటిలోతు ఎక్కువగా ఉండటంవల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అవుతున్నాయి.వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినపుడు గుండ్ల చెరువు అలుగు పారడంతో బ్రిడ్జిపై నుండి నీరు వేగంగా ప్రవహిస్తుంది.దీంతో వ్యవసాయ పనులకోసం వెళ్లేవారికి రాకపోకలకు తరచూ అంతరాయం ఏర్పడుతుంది. మండల కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నామని పలుమార్లు ప్రజా ప్రతినిధులకు ,అధికారులకు తెలియజేసనప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం ద్వారా నిత్యం రాంపురంతండా, నాగయ్యగూడెం, కరక్కాయల గూడెం ,ఉర్లుగొండ,సర్వారం,నరసింహాపురం తుమ్మగూడెం ,నేరేడువాయి,గోపతండా తదితర గ్రామాల నుండి వందల సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి.ఈ బ్రిడ్జిపై రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా ఇప్పటికైనా అధికారులు ,ప్రజా ప్రతినిధులు స్పందించి లో లెవెల్ వంతెన స్థానంలో నూతన హైలెవెల్ వంతెన నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు ,వాహనదారులు కోరుతున్నారు.



# సూర్యాపేట వార్త

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

## ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## ఎస్ఐ పెరిక రవీందర్

పెన్‌పహాడ్,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండలంలో గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులు అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు.ఆయన ఈ సందర్భంగా మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ గణేష్ మండలపాల కోసం ముందుగా నిర్వాహకులు తమ పేరు,సెల్ నెంబర్,అడ్రస్ ,అసోసియేషన్ పేరు గణేష్ ప్రతిమ ఎత్తు వివరాలు,ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జన తేదీ,ఓనర్ వివరాలు పిన్‌కోడ్‌తో సహా తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తు పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్‌లో మండప నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు అన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని అన్నారు. నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైక్,డిజె అనుమతిని పోలీస్ స్టేషన్‌లో తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అదేవిదంగా విద్యుత్ శాఖ వారి అనుమతులు కూడా తీసుకోవాలని మండలంలో ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని,ఎలాంటి గొడవలకు తావులేకుండా యువత కమిటి సభ్యులు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకోవాలని,వినాయక నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని ,ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు.

# త్రాగునీటికి తప్పని కష్టాలు

## ఆరు నెలలుగా మంచినీరు రాక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

## గత కొన్ని ఏండ్లుగా పని చేయని చేతిపంపులు

## పట్టించుకోని అధికారులు

పెన్‌పహాడ్,3సెప్టెంబర్,(ప్రభాతవార్త):

గత ఆరు నెలలుగా మంచినీరు అందక కనీస అవసరాలు తీరక త్రాగునీటి కష్టాలతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న సంఘటన మండల పరిధిలోని మాచారం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలానికి కూతవేటు దూరంలో ఉన్న మాచారం గ్రామంలో 3,4 వార్డులలో ప్రజలు గత 6 మాసాలుగా త్రాగునీరు,ఇంటి కనీస అవసరాలకు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఈ వార్డులకు మిషన్ భగీరథ పైప్‌లైన్ కనెక్షన్ లేకపోగా, గ్రామ పంచాయతీ స్కీంబోర్డుపై ఆధారపడి ఉన్నారు.కాగా స్కీంబోర్డు ఆరు నెలలుగా తరచూ రిపేర్లకు గురవుతూ ఉండటంతో త్రాగునీటికి కష్టాలు తప్పడంలేదని,స్థానిక అధికారులకు చెప్పినప్పటికీ తమ గోడు వినిపించుకోవడంలేదని ,ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గ్రామ పంచాయతీ ట్యాంకర్‌తోనైనా నీటిని అందించాలని వేడుకుంటే ఈ ట్రాక్టర్ కూడా పంచర్ అయిందని,బాగు



చేయించకుండా మూలన పడేసి నిరుపయోగంగా తయారు చేశారని అన్నారు.తమకు త్రాగునీటిని అందించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళితే వారుకూడా ఒకరిపై ఒకరు పోటీ పెట్టుకుంటు మంచినీటి అవసరాలుగాని, ఎటువంటి పారిశుధ్య పనులుగాని చేపట్టడం లేదని వార్డు ప్రజలు ఆంధోళన వ్యక్తం చేశారు.స్థానికంగా ఉన్న చేతి పంపులు కూడా ఏళ్ల తరబడి రిపేర్లతో నిరుపయోగంగా మారాయని వాటిని రిపేర్ చేయించే నాధుడు లేడన్నారు. ఈ వార్డు ప్రజలను అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఇకనైనా అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. గత 6నెలలుగా త్రాగునీటికి అవస్థలు పడుతున్నాము: పేరం మధుగత ఆరు నెలలుగా త్రాగు నీరు అందక తవ్ర అస్వస్థకు గురవుతున్నామని గ్రామ కార్యదర్శికి తమగోడు వెల్లబోసుకున్నా పట్టించుకోవడం లేదు.కనీసం మంచినీటికోసం గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని అందించమంటే ట్రాక్టర్ పంచర్ అయిందని సాకు చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

# అనాధ ఆశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రభాతవార్త, సూర్యాపేట:



వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ ఆదేశాను సారం వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు సూర్యాపేట వాసవి క్లబ్ అధ్యక్షులు చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళవవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి క్లబ్ కార్యాలయం వద్ద ఆలేటి ఆటం అనాధ ఆశ్రమములో నివాసం ఉంటున్న నిరాశ్రాయుల నిమిత్తం నిత్యావసర సరుకులు బబియ్యం, పప్పు, నూనెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్ మాట్లాడుతూ.. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కే.సీ.గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పుట్టిన రోజు నుండి వారం రోజుల పాటు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా అనాథల నిమిత్తం నిత్యావసర సరుకుల పంపిణీ చేసినట్లు తెలిపారు. వాసవి క్లబ్ స్థాపించినప్పటి నుండి దేశ, విదేశాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి పాలవరపు శ్రీశైలం, కార్యదర్శి సోమ ఉపేందర్, వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ సెక్రటరీ వేణుమాధవర్, ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, జాయింట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, జెడ్‌సీ బెలిదె శ్రీనివాసులు, ఆర్‌సి జూలకంటి నాగరాజు, ఐపిసిఐ సిఆర్సిలు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాట ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార వ్యవర్గ సభు యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో నాడు నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాటం నిర్వహించామని తెలిపారు. భూస్వాముల, జాగీర్దార్లచేతిలో ఉన్న లక్షలాది ఎకరాలను పేదలకు పంచి అనేక గ్రామాలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టులది అన్నారు. నాటి పోరాటంలో 4వేల మంది అమరులయ్యారని వారి త్యాగాలను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈనెల 11 నుంచి 13వ తేది వరకు సూర్యాపేటలో జరిగే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# బీసు నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన అవిలమల్లు యాదవ్

మద్దిరాల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కుక 2డం గ్రామానికి చెందిన బీసు నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిల్లమల్లు యాదవ్ మంగళవారం ఆయన మృతదేహానిక పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచిపాల వెంకన్న, పోలుమల్ల గ్రామశాఖ అధ్యక్షుడు ఏలేటి శ్యామ్‌రెడ్డి, మండల నాయకులు కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారాన్ని పకడ్బందీగా అందించాలి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్

భువనగిరి ప్రభాతవార్త:

బాలింతలకు, గర్భిణీలు, పిల్లలకు పోషక ఆహారం పకడ్బందీగా అందించాలని, పోషకాహార లోపాన్ని నివారించేలా కృషి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో సీడీపీఓలు, సూపర్వైజర్లు, హెల్త్ డిపార్టుమెంట్ ఎంఎల్హెచ్‌పీ, వైద్య అధికారులకు జరిగిన పోషణ మాసం కార్యక్రమం, పర్యవేక్షణతో కూడిన ఆహార పద్ధతులపై ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలింతలు, గర్భిణీలు, 0-5 సంవత్సర వయస్సులోపు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని పకడ్బందీగా అందించాలని తెలిపారు. ఈనెల ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం నిర్వహిస్తున్నందున పిల్లల బరువు, ఎత్తు నమోదు చేయడం, లెన్ డిపార్టుమెంట్స్ సమన్వయంతో వయస్సుకు తగిన బరువు, ఎత్తు లేని పిల్లలకు పర్యవేక్షణతో కూడిన ఆహారాన్ని అందిస్తూ వైద్య పరీక్షలు చేయించాలని, తక్కువ బరువు ఉన్న పిల్లలకు ఆకలి పరీక్షలు నిర్వహించాలని, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, డాక్టర్ సలహాల మేరకు పోషకాహార పునరావాస కేంద్రాలకు పంపాలని సూచించారు. ఆకలి పరీక్షలో ఉత్తీర్ణులైన పిల్లలకు పర్యవేక్షణతో కూడిన ఆహారం ఇవ్వడం, ఉత్తీర్ణులు కాని పిల్లలకు మెడికల్ ఆఫీసర్లతో పరీక్షలు చేయించి మందులు, పోషక ఆహారం, బాలమృతం అందించాలని, సప్లిమెంటరీ సూపర్వైజరి ఫీడింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో నమోదు చేసి వారి ఆరోగ్యం పరీక్షస్తుండాలని, ఇంటింటి గృహ సందర్శన చేసి తల్లిదండ్రులకు సలహాలు అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహర నిల్వలను సరిగా భద్రపరచాలని, ప్రతి రోజు చెక్ చేసుకోవాలని



తెలిపారు. డ్యామేజీ అయిన ఆహారాన్ని వెంటనే పారవేయాలని, డ్యామేజీ వివరాలను యాప్‌లో నమోదు చేయాలని, పైఅధికారుల దృష్టికి తేవాలని, పిల్లల ఆహారం విషయంలో అతి జాగ్రత్తగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రమైన త్రాగునీరు, వంటల నిర్వహణ ఉండాలన్నారు. నమోదు అయిన గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే రోజువారి ఆహారాన్ని వారు అంగన్వాడీ కేంద్రాలలోనే తిని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా సంక్షేమ శాఖలు కలిసి సమన్వయంతో పిల్లలందరి బరువులు, ఎత్తులు పరీక్షిస్తూ లోప పోషణ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యశోధ, డాక్టర్ మనోహర్, డాక్టర్ శిల్పిని, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వీణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ్ మాసం పోస్టర్స్‌ను ఆవిష్కరించారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

# విద్యార్థులు వ్యాసరచన అంశాలపై ఆసక్తి పెంచుకోవాలి

ఆలేరు ప్రభాతవార్త:




విద్యార్థులు వ్యాసరచన అంశాలపై ఆసక్తి పెంచుకోవాలని శ్రీరామకృష్ణ విద్యాలయ కరస్పాండెంట్ బండి రాజుల శంకర్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక రామకృష్ణ విద్యాలయంలో జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏకశిలా హై స్కూల్, ఎస్ఆర్‌కెవి, ఎవరిష్ట హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి వందమంది విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన నిర్వహణకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనని స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కుంతావత్ కమలాకర్, చైర్మన్ మైదం భాస్కర్, సంస్థ మెంబర్ జూకంటి సంపతన; వివిధ స్కూల్స్ ఉపాధ్యాయులు దూడల వెంకటేష్, ఇక్కిర్తి సిద్దేశ్వర్, సందీప్, తరిగొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

## -డీజేల ఏర్పాటుకు అనుమతులు లేవు

## -నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

## -ఏసీపీ రమేష్

ఆలేరు ప్రభాతవార్త:

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు సాంప్రదాయంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ రమేష్, సిఐ కొండల్ రావులు తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక లక్ష్మీ గార్డెన్‌లో స్థానిక ఎస్ఐ రజినికర్ అధ్యక్షతన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవ కమిటీ నిర్వహకులు వినాయకుని వివరాలను తెలపాలని, పరిసర ప్రాంతాలవారికి ఇబ్బందులు కలగకుండా మంటపాల ఏర్పాటు నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. డీజే అనుమతులు లేవని, 11 రోజులలోగా వినాయకుని నిమజ్జనం చేయాలని, మండపాల వద్ద నిర్వాహకులు తగు సూచనలు పాటించాలని కోరారు. రాత్రి 11 గంటలలోగా వినాయకుని నిమజ్జం జరగలని చెప్పారు. మండప ఏర్పాటు విషయంలో అఖండ దీపం విషయంలో జాగ్రత్తలు వహించాలని చెప్పారు. వినాయకుని ఏర్పాటు



విషయాన్ని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చి అనుమతి పొందాలని ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన అశాంతి వాతావరణం నెలకొల్పే ప్రయత్నం చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, కమిషనర్ లక్ష్మి, నాయకులు వల్లపు ఉప్పలయ్య, టీంకు, కంతుల శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## -ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం నాయక్

ఆలేరు ప్రభాతవార్త:



ఉన్నత విద్యాశాఖ కమీషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులో తెలుగు, ఇంగ్లీష్, ఫిజిక్స్ సబ్జెక్టులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను గెస్ట్ లెక్చరర్లుగా పనిచేయడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత సంబంధిత సబ్జెక్టులో 55శాతం ఉత్తీర్ణతతో పీజీ, ఎస్సీ, ఎస్టీలకు 50శాతం ఉత్తీర్ణత ఉండాలి. నెట్, సెట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఆసక్తి కలిగిన అభ్యర్ధులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 5వ తేది 4:30 గంటలలోపు కళాశాలలో సమర్పించలని వారు తెలిపారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను అత్యధికంగా నమోదు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి వేముల నరేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. మంగళవారం మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్ అధ్యక్షతన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిర్ర రవీందర్, గాజుల బాలరాజ్, ఆలేటి నాగరాజు, భూమండ్ల సతీష్, బాల్ద నరసింహ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బసంతాపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మహా కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



పోషన్ మహాలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సూపర్వైజర్ రమణ అధ్యక్షతన బసంతాపురం అంగన్వాడీ కేంద్రంలో రీడ్-ఏ-తోన్ అనే కారయ్రక్రమం తల్లులతో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్లే స్కూల్ పిల్లలకు కథను చెప్పే విధానాన్ని వివరించారు. కథలపై ఆసక్తి కలిగించేలా హావభావాలతో వాయిస్ మాడ్యులేషన్‌తో చదివి చెప్పాలని అన్నారు. కథల పుస్తకాల్లోని ఆసక్తికరమైన చిత్రాలను చూపిస్తూ, సులభతర సంభాషణ చేస్తూ, ఆసక్తికర బొమ్మలను ఉన్న కథల పుస్తకాలను సేకరించి ప్రీ స్కూలు చిన్నారులకు భాషాభివృద్ధిని, మేధావికాసాన్ని అభివృద్ధి చేయాలని వివరించారు. సమావేశంలో అంగన్వాడీ టీచర్ మంజుల, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గుండాల ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో హయత్ నగర్‌లో ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గుండాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి.ఖలీల్‌ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



# హుజూర్ నగర్ వార్త

## తెగిపోయిన చెరువులను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి



*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలకు గండ్లు పడి తెగిపోయాయని ప్రభుత్వం వెంటనే యుద్ధప్రాతిపదికన వాటిని పునరుద్ధరించాలని మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మండల పరిదిలోని బూరుగడ్డ, గోపాలపురం గ్రామాల్లోని నల్లచెరువు, మోదుగులకుంట చెరువులకు పడిన గండ్లను గోపాలపురం మాజీ ఎంపిటిసి చీకూరి రాజారావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా చెరువులు, కుంటలు తెగిపోయాయని దీంతో వేల ఎకరాలలో రైతులు పంట పొలాలు నీట ము నగడమే గాక భూమి కోతకుగురై ఇసుక మేటలతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.25 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతం నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తుఫాన్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని దృష్టిలోపెట్టుకొని కేం ద్ర ప్రభుత్వం నుండి తక్షణ సహాయం కింద రూ.5 వేల కోట్లు మంజూరు చేసేలా ప్రధాని నరేంద్ర మోడీని, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఒప్పించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్‌మియా, వీరమల్ల సుందరయ్య, ముదిగొండ నారాయణ, నకిరెకంటి కోటయ్య, శాసనాల సత్యనారాయణ, మౌలానా, వెంకటేశ్వరరావు, గోవిందు, నర్సమ్మ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన కుటుంబ నిర్ధారణ చేసుకోవాలి

### - 50శాతం రైతుల కుటుంబ నిర్ధారణ పూర్తి

### - వ్యవసాయ సహాయ సంచాలకులు రవి



*నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకానికి అర్హులైన రైతులందరు కుటుంబ నిర్ధారణ త్వరితగతిన చేసుకోవాలని హుజూర్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రవి కోరారు. ఆయన మంగళవారం నేరేడుచర్లలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో కుటుంబ నిరా ్ధరణ నమోదును పరిశీలించిన సందర్భంగామాట్లాడుతూ హుజూర్‌నగర్ డివిజన్‌లో 9,061 మంది రైతులు కుటుంబ నిరా ్ధరణ చేసుకోవలసి ఉండగా ఇప్పటి వరకు సుమారు 4500మంది రైతులు కుటుంబ నిర్ధారణ చేసుకున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన రైతులు ఒకటి, రెండు రోజుల్లో కుటుంబ నిరా ్ధరణ చేసుకోవాలని అన్నారు. గ్రామాలకు వచ్చిన వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద కానీ, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గానీ కుటుంబ నిరా ్ధరణ నమోదు చేసుకోవచ ్చని తెలిపారు. రూ.2 లక్షలకుపైగా రుణం ఉన్నరైతులకు ప్రభుత్వం విడతల వారీగా రుణమాఫీ చేసే అవకాశం ఉందన్నారు. అనంతరం అరకొర వసతులతో ఉండి వర్షానికి కురుస్తున్న కార్యాలయం గురించి వ్యవసాయాదికారి జావేద్ ఆయన దృష్టికి తేగా పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతానన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నాగరాజు, అన్వేష్, నిర్మల, స్నేహ తదితరులున్నారు.

## భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం వెనుకటి రోజుల్లో వెలమ దొర నిర్మించిన పురాతనమైన పాత కోటను గోడలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరి శీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మూడు రోజుల నుంచి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పాత గోడలు, పాత మిద్దెలు, పూ రి పాకలు, విద్యుత్ స్థంబాలు కూలిపోతున ్నందున వాగులు, వంకలు, చెరువులు కృష్ణానది పొంగి ప్రవహిస్తుండటం వలన మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉ ండాలని కోరారు. ముఖ్యంగా వృద్దులు ఇండ్లలో నుండి బయటకు రావద్దని అన్నారు. మేళ్లచెరువులో కూలి పోయిన గోడలను, గండి పడి తెగిన చెరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో తిరునగరు గోపి, గ్రామ పంచాయితీ కార్యదర్శి మహ ్మద్ అబ్దుల ్ ఫరీద్‌తోపాటు వివిధ శాఖల సిబ ్బంది, స్థానికులు పాల్గొ ్న్నారు.



## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మంగళగిరి శ్రీకాంతాచార్యులు దంపతులు, ప్రజాపతి మనోహర్ దంపతులు, కోగంటి శ్రీరంగరామానుజన్ దంపతులకు ఆలయ కమిటి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సాంప్రదాయసిద్దంగా అయ్యప్పస్వామి దేవాలయంలో 16 రోజుల పండుగ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో నూతనంగా నిరి ్మంచిన శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో మంగళవారం సాం ్ర పదాయసిద్దంగా వైభవంగా అత్యంత భక్తి శ్రద్దలతో 16 రోజుల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఇరువంటి వెంకట రమణశాస్త్రి ఆధ్వర్యంలో ఇటీవల ఆలయంలో ప్రతిష్టించిన శ్రీగణపతి, సుబ్రహ్మణ్యేశ ్వర, మాలికా పురోత్తమ సహిత అయ ్యప్ప స్వామి నవ విగ్రహాలకు వేద మంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానప్రసాద వితరణ చేశారు. ఈ పూజా కార్య క్రమాలలో ఆలయ కమిటి సభ్యులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల మెరుగుదలకు కృషి చేయాలి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాసన సామర్థ్ ్యల మెరుగుదలకు కృషి చేయాలని మండల విద్యాధికారి పానుగోతు శ త్రునాయక్ కోరారు. మంగళవారం ప్రాథమికపాఠశాలల సముదాయ సమావేశాలు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్ ్స ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఎంఈవో పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల మెరుగుదలకు కాంప్లెక్ ్స సమావేశాలు దోహదపడతాయని, విద్యార్థులకు సరళ రీతిలో బోధించుటకు తమ నైపుణ్యాలు మెరుగుపరుచుకొనుటకు ఈ సమావేశాలను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఎన్‌వో పి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 19న 3, 6, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించు నేషనల్ అఛీవ్‌మెంట్ సర్వే పరీక్షల కోసం విద్యార్థులను సంసిద్ధులను చేయాలని కోరారు. ఎల్.శ్రీనివాసరావు, ఆర్‌పిలు ఆర్.శ్రీనయ్య, పి.శ్రీధర్, ఎడవెల్లి సత్య నారాయణరెడ్డిలు శిక్షణ ఇచ్చారు. సీఆర్పీలు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.పద్మ, వై.ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణములు, సహస్రనామ అర్చనలు, హారతులు, అన ్నప్రసాద వితరణ, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజ కుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణ ప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

*నల్లగొండ 03 ప్రభాతవార్త*

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పటళ్లలో చికిత్స పొందిన 23 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.8,56,500 విలువ గల చెక్కులను మంగళవారం నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు శాసనమండలి చైర్మెన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని చెప్పారు. సిఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన చెక్కులను మంజూరు చేసి ముఖ్యమ.ంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజలకు సహాయం



చేశారన్నారు. ఈ పథకాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ పేద ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రజిత వెంకట్‌రెడ్డి, పాదురి ఇంద్రసేనారెడ్డి, నాగులవంచ వెంకటేశ్వరరావు, సైదులుగౌడ్, సత్యనారాయణ, బొంత శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ పీఆర్‌టీయుసీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*మోత్కూర్ ప్రభాతవార్త:*

మోత్కూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్‌టీయుసీ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, స్థానిక ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్యలు మాట్లాడుతూ.. జీవో నెంబర్ 11, 12లను సవరించి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్‌ఎం పదోన్నతులు కల్పించాలని, పలు డిమాండ్‌లను అమలు చేయాలని



ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె వెంకటేశ్వర్లు, పసునూరి సుధాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజిడి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని రామకృష్ణ, ఇండ్ల రాంప్రసాద్, సీనియర్ నాయకులు మందడి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే పర్యటన

*మోత్కూర్ ప్రభాతవార్త:*

బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు మోత్కూర్ మున్సిపాలిటీలో పర్యటించనున్నారని మోత్కూర్ పురపాలక సంఘం కమీషనర్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మోతూన్కర్ మున్సిపాలిటీ పరిధిలో టీయుఎఫ్ఐడీసీ ద్వారా మంజూరైన నిధులు రూ.5.6కోట్లతో సీసీ రోడ్లు, మురికి కాలువల శంకుస్థాపనకు గౌరవ తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు బుధవారం ఉదయం 11 గంటలకు విచ్చేస్తున్నారని, అనంతరం 11:30 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరుగు సాధారణ సమావేశంలో పాల్గొనడం జరుగుందని పేర్కొన్నారు.

# అర్ధాంతరంగా తొలగింపు అన్యాయం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



గురుకుల పాఠశాలలో పరిధిలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులు అద్దాంతరంగా తొలగింపునకు వ్యతిరేకంగా మంగళవారం గురుకుల పాఠశాలలో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో పనిచేసిన పార్ట్ టైం ఉద్యోగులను తొలగించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, రాంబాబు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:*



విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన రావుల వెంకటయ్య(56) చనిపోయిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నఅడిశర్లపల్లి శివారులోని నిరుపయోగంలో లేని పత్తిమిల్లులో విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడని తెలిపారు. చాతిపై ఎడమ చేతిపై విద్యుత్ గాయాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని అధికారులు, మిల్లు యజమానిని కోరారు.

# డ్రైవర్స్ కాలనీ సమస్యలపై మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుగుల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీలో పలు సమస్యలపై మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌కి, మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాలనీ ఏడవ వార్డు సభ్యులు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సమీర్, జానీ పాషా, ఖలీల్, శ్యామల ప్రకాష్ రెడ్డి, సోమలింగా చారి తదితరులు పాల్గొన్నారు.

# కర్రకి జోల కట్టి వ్యక్తి ప్రాణాలు కాపాడిన గ్రామస్తులు

**- కేశవాపురం బంధం వాగులో తెరపైకి తలపించిన వైనం**

*తుంగతుర్తి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:*

ప్రజలు పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వైనం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కేశవాపురం గ్రామంలో చోటు చేసుకుంది. తుంగతుర్తి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన పడిశాల కుటుంబరావుకు మంగళవారం ఉదయం తేలు కుట్టింది. అతనికి చికిత్స నిమిత్తం దవాఖానాకు తీసుకెళ్దామంటే ఇటీవల రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కేశవాపురం బంధం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో రవాణా పూర్తిస్థాయిలో స్తంభించిపోయింది. దీంతో అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు కర్రకి చీరలతో కావడి జోల కట్టి అతన్ని కూర్చోబెట్టుకొని ప్రవహిస్తున్న నీటిగుండా గ్రామస్తులు దాటవేసి అతని ప్రాణాలను కాపాడారు.






# అతిధి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను అతిధి అధా ్యపకులుగా పని చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, గణితం సబ్జక్టులను బోధి ంచుటకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు 55 శాతం మార్కులతో సంబంధిత పిజి డిగ్రీని కలిగి ఉండా లన్నారు. పిహెచ్‌డి, నెట్, సెట్ అదనపు అర్హతలు ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 6వ తేదిలోపు హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

# తిరుమలగిరిలో డిపో ఏర్పాటు చేయాలని

## ఆర్టీసీ అసిస్టెంట్ డైరెక్టర్‌కు వినతి

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేయాలని సూర్యాపేట ఆర్టీసీ అసిస్టెంట్ డైరెక్టర్ సైదులుకు ఆర్టీసీ బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిరబోయిన హనుమంతు, పోరేల్ల లక్ష్మయ్య, కొమ్మటింటి నాగేషు, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కాలనీలో పర్యటించిన దైద

*నకిరేకల్ 03 ప్రభాతవార్త*

గత రెండు మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నకిరేకల్ పట్టణంలోని వడ్డెర బస్తీ, ఎస్సీ కాలనీ, మొండివారి కాలనీలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్ పర్యటించారు. అక్కడ ఉన్న ప్రజలతో కలిసి మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎవరు కూడా బయటకు రావద్దని, వరద నీరు విపరీతంగా వస్తున్న నేపథ్యంలో దోమలు ప్రబలకుండా శానిటేషన్ చేయాలని, గుబురుగా ఉన్న చెట్ల వల్ల విష పురుగులు ఇళ్లలోకి రాకుండా వాటిని తొలగించాలని, మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దని, వర్షాలకు దెబ్బతిన్న వీధిలైట్లని ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని ఆత్మస్థైర్యం కోల్పోకూడదని కోరారు. అత్యవసర సమయాల్లో నన్ను గాని కార్యకర్తలను మరియు మున్సిపల్ అధికారులను సంప్రదించవచ్చని కోరారు.



## తుఫాన్ వరదల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తుంగతుర్తి మండలంలో పలు గ్రామాల్లో వరి, పత్తి పంటలు నీట మునిగాయని, రావులపల్లి, మానాపురం గ్రామాల మధ్యన యాదరాజుల చెరువు ఉప్పొంగి వరద రోడ్డు పై నుండి వెళ్లడంతో రోడ్డు పూర్తిగా తెగిపోవడం వలన రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేశవాపురం, వెలుగుపల్లి మధ్యలో ఉప్పొంగడం వలన ఆ గ్రామాలు ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నారని అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇండ్లు కూలీ పోయాయి అని, వరి, పత్తి పంట నీట మునిగిపోయాయి అని..అన్ని రకాలుగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేయించాలని సంబంధిత అన్ని డిపార్ట్‌మెంట్ అధికారులను అందుబాటులో ఉండే విధంగా మరోసారి ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, తునికి సాయిలు, లాకావత్ దశరథ, బానోతు సుధాకర్, కన్నెబోయిన ప్రసాద్, చింతకుంట్ల మనోజ్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి అలయంలో మహాలక్ష్మి యాగం

**హాలియా, (ప్రభాతవార్త). సెప్టెంబర్ 3:**



హాలియా మున్సిపాలిటీలోని స్వయం భూ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా శ్రీమహాలక్ష్మి యాగం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం విశ్వక్సేనారాధాన, వాసదేవ పుణ్యావాహచనం, నవగ్రహదేవత, అనంత నాగదేవత అభిషేకాలు నిర్వహించి అనంతరం మూల మంత్ర హోమాలు జరిపించడం జరిగింది. కార్యక్రమంలో గోవర్ధనం శ్రీరామాచార్యులు, స్థానాచార్యులు, రాఘవాచార్యులు, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

: మున్సిపల్ చైర్మన్ రాజు




**చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** స్నేహపూర్వక వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో పోలీసు, రెవిన్యూ, విద్యుత్, అగ్నిమాపక, గణేష్ ఉత్సవ కమిటీలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల నిబంధనల ప్రకారం ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధ కుమార్, తహశీల్దార్ హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

# దెయ్యంగుండ్ల బాధితులను కాపాడిన నల్లగొండ జిల్లా పోలీసులు

డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తింపు
జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాలతో రంగంలోకి..
రెస్క్యూటీంను అభినందించిన ఎమ్మెల్యే బాలునాయక్





**డిండి, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త**

సోమవారం వాగులో చిక్కుకున్న డిండి మండలంలోని దెయ్యంగుండ్లకు చెందిన చెంచులను రక్షించేందుకు పోలీసులు చూపిన చొరవ ఫలించింది. దీంతో వారు ప్రాణాలతో బయట పడ్డారు. చెంచులు వాగులో చిక్కుకున్నారన్న విషయం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించి తక్షణమే రంగంలోకి దిగి వారిని కాపాడాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సోమవారం రోజు చీకటి కావడంతో సహాయ చర్యలకు ఆటంకం కలిగింది. దీంతో మంగళవారం రోజు ఉదయాన్నే రెవెన్యూ పోలీస్ యంత్రాంగం డ్రోన్ సహాయంతో దయ్యం గుండు పై ఉన్నట్లు గుర్తించి సహాయక చర్యలు చేపట్టారు.తాడు సాయంతో 10 మంది చెంచులను సురక్షితంగా బయటకి తీసు కువచ్చారు అచ్చంపేట, దేవరకొండ పోలీసులు. ఈసందర్భంగా ఎంతో సాహ సోపేతంగా చెంచులను కాపాడని పోలీస్ యంత్రాంగాన్ని, సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూటీంను డిజిపితోపాటు జిల్లా ఎసీ ్ర అభినందించారు. అదేవిధంగా చెంచులను బయటకు తీసుకొచ్చేంత వరకు అక్కడే ఉండి చేపట్టిన సహాయక చర్యలను దేవరకొండ, అచ్చంపేట ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, చిక్కుడు వంశీకృష్ణలు పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఇరువురు ఎమ్మెల్యే పోలీసుల సహసాన్ని ప్రశంసించారు.

### రెస్క్యూటీంనకు అభినందనల వెల్లువ...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోపాటు మహబూబ్ నగర్ జిల్లాలో గత రెండు రోజుల పాటు కురుస్తున్న భారీ వర్షాలకు దుందుభి వాగు ద్వారా వస్తున్నటువంటి భారీ వరదతో డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు సోమవారం అలుగు పోసిన విషయం విధితమే. ప్రాజెక్టు డ్యాంపై నుంచి అలుగు పోతున్నాడంతో ప్రాజెక్టు దిగివ ప్రాంతమైన డిండి వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది దీంతో మండల పరిధిలోని గోనబోయినపల్లి గ్రామ శివారులోని వాగు మధ్యలో ఉన్న రాతిబండ దయ్యం గుండుపై నివాసం ఉంటున్న పదిమంది చెంచులను వాగు వదులుతంగా ప్రవహిస్తుండడంతో కోన బోయినపల్లి గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పోలీసులు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు అయితే సోమవారం రోజు చీకటిపడడం తిరిగి వర్షం ప్రారంభం కావడంతో చెంచులను బయటకి తీసుకురావడానికి సహాయక చర్యలు చేపట్టడం ఇబ్బందికరంగా మారింది వాగు ఉధృతి పెరిగితే దయ్యం గుండు మునిగిపోయే ప్రమాదం ఉందని రెస్క్యూటీమ్ మంగళవారం రోజున పదిమంది చెంచులు వాళ్లతో పాటు చిన్న పాప కూడా ఉందని దయ్యం గుండు పై డ్రోన్ కెమెరా సాయంతో గుర్తించిన పోలీసులు తాడు సాయంతో సురక్షితంగా వారందరిని ఒడ్డుకు చేర్చారు. పోలీసుల రెస్క్యూ ఆపరేషన్‌ని ఎమ్మెల్యే నియోజకవర్గ గ్రామ ప్రజానీకం అభినందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఆర్డిఓ శ్రీరాములు, డిఎస్పి గిరిబాబు, సీఐ సురేష్, ఎస్ఐ రాజు,తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో డానియల్,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, రెస్క్యూ టీం పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# గ్రామాభివృద్ధిలో గ్రామస్తుల భాగస్వామ్యం తప్పనిసరి

...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
...నాంపల్లి అభివృద్ధి పనులపై ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష



**నాంపల్లి,3సెప్టెంబర్,ప్రభాతవార్త:** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కిందిస్థాయినుండి గ్రామస్తులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మంగళవారం మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల అభివృద్ధి పనులపై మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని విద్యుత్ సమస్యపై స్థానిక నాయకులతో చర్చించారు. మండలంలో విద్యుత్ లోవోల్టేజి సమస్యలు,రోడ్ల నిర్మాణాల పురోగతిని ఆయా శాఖల అధికారులను ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు.కొత్త రూట్లలో రోడ్డు నిర్మాణాలకు సంబందించిన వివరాలు ఇవ్వాలని కోరారు.రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటిస్తూ అనుకున్న సమయంలో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలని,ఇందులో భాగంగా గ్రామ కమిటీలు వేయాలని , వాటిలో మహిళలకు స్థానం కల్పించాలని సూచించారు.కింది స్థాయినుండి పటిష్టమైన వ్యవస్థను తయారు చేస్తేనే గ్రామాలు త్వరితగదిన అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

:ఎస్ఐ డి.నర్సింహులు

**పెద్దఅడిశర్లపల్లి,సెప్టెంబర్03,ప్రభాతవార్త:**

మండలంలోని ప్రజలు గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా జరుపుకోవాలని గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు అన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా మంగళవారం నాడు గుడిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలోమండలంలోని 31 గ్రామ పంచాయతీలకు సంబందించిన ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు,యువజన సంఘాల సభ్యులకు పోలీసుశాఖ ఆద్వర్యంలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ డి.నర్సింహులు మాట్లాడుతూ విగ్రహాలను తక్కువగా ఎత్తు ఉన్న వాటిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని అన్నారు. మండపాలకు విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారుల అనుమతి పొందాలని సూచించారు.మండపాల వద్ద డిజెలకు ఎలాంటి అనుమతులు లేవని, మండపాల వద్ద రాత్రి వేళ ఇద్దరు వ్యక్తులు ఉండాలని అన్నారు.పోలీసు సూచనలు పాటించకుండా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహకులు అప్రమత్తంగా సూచుకోవాలన్నారు.మండలంలోని ప్రశాంతమైన వాతావరణంలో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని ఆయన కోరారు.



# భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు

**- అధ్వాన్నస్థితికి చేరిన గ్రామాల రహదారులు,**

**అంతర్గత రహదారులు**

**- తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు**

నేరేడుచర్ల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండ ం ప్రభావంతో నేరేడుచర్ల మండలంలో కురిసిన భారీ వర్షాలకు పట్టణం, మండలంలోని రహదారులు దెబ్బతిని అధ్వాన్న స్థితికి చేరుకునా ్నయి. ఇటీవలి కాలంలో ఎన్నడు కురవని వర్షాలు గత నాలుగు రోజుల నుండి కురుస్తున ్న వర్షాలకు గ్రామాల రహదారులు, అంతర్గత రహదారులు గుంతలమయం కావడంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికే అధ్వాన్నస్థితిలో ఉన్న రహదారులు ఈ వర్షాలకు మరింత అధ్వాన్నస్తితికి చేరాయి. మండలంలోని తెలగరామయ్యగూడెం నుండి నేరేడుచర్ల రహదారి మద్యలో గూనలతో నిర్మించిన కల్వర్టు వరదకు మట్టి కొట్టుకొని పోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తెలగరామయ్యగూడెం నుండి నేరేడుచర్లకు ఇతర ప్రాంతాలకు ప్రతినిత్యం ఏదో ఒక పనిమీద ప్రజలు వెళుతుంటారు. కల్వ ర్టు దెబ్బతినడంతో ప్రజలు వెళ్లలేకపోతున్నారు. నేరేడుచర్ల-పెంచికల్‌దిన్న రహదారి ఇప్పటికే గుంతలమయం కాగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మరింత దెబ్బ తినడంతో ప్రయాణీకులు ఇబ ్బందులకు గురవుతున్నారు. నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రహదారి, జాన్‌పహాడ్ రోడ్డు నుండి కోదాడ రహదారి బైపాస్ రోడ్డు, జాన్‌పహాడ్ రోడ్డు నుండి మిర్యాలగూడ బైపాస్ రోడ్డు ఇప్పటికే భారీ గుంతలతో ఉండగా కురు స్తున్న వర్షానికి గుంతలలో నీరు నిలిచి ఉండటంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ప్రజలు, ద్విచక్ర వాహనచోదకులు ఈ రహదారుల గుండా వెళ్లాలంటే గుంతలలో నీరు మీదపడుతుందని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రహదారి గుంతలమయంగా ఉండటంతో ప్రజలు, రోగులు ఈ రహదారి గుండా వెళ్ల లేక పోతున్నామ ని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ రహదా రుల నిర్మాణాలకు నిధులు మంజూరైనప్పటికీ పనులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతునా ్నరు. ఊహించని విదంగా కురిసిన భారీ వర్షం, ముసురుతో రహదారులు దీనావస్థకు చేరుకున్నాయి. అంతేగాకుండా మండలంలో పలు గ్రామాల రహదారులు దెబ్బతిన్నాయి. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు గమనించి రహదారులను త్వరగా మరమ్మతులు పూర్తి చేసి ప్రజల, ప్రయాణీకుల ఇబ ్బందులను తొలగించాలని కోరుతున్నారు.





# బీఎల్‌వోలు ఓటర్ల నమోదు అన్‌లైన్‌లో వేగవంతం చేయాలి: అడిషినల్ కలెక్టర్

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 3:

ఓటర్ల నమోదు ప్రక్రియ బీఎల్‌వోలు తమ యాప్‌లో అన్‌లైన్ వేగవంతం చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, అడిషినల్



కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం అనుముల మండలంలో హౌస్ టూ హౌస్ సర్వేలో బీఎల్‌వోలు చేస్తున్న అన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుముల మండలంలో 36,324 మంది ఓటర్లు ఉన్నారని, 9,376 మందిని అనగా 25 శాతం మేరకు బీఎల్‌వో యాప్ ఇప్పటి వరకు అన్‌లైన్ చేయడం జరిగిందన్నారు. ఈనెల 13వ తేదీ వరకు మండలంలోని 44 పోలింగ్ కేంద్రాల పరిదిలో బీఎల్‌వోలు అందరూ ఇంటి ఇంటికి తిరిగి అదార్ లేని వారికి అదార్ సేకరణ, ఫోన్ లేని వారికి ఫోన్ నెంబర్ సేకరణ, పేర్లు తప్పులు ఒప్పులు లాంటివి అన్‌లైన్ యాప్ నందు సవరణలు చేయాలని సూచించారు. వారి వెంట తహసీల్దార్ జయశ్రీ, బీఎల్‌వోలు అక్బర్, విజయ, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుముఖం పడుతున్న వరద

**-నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులు**

**-క్షేత్రస్థాయిలో పరిశీలన**

**-ధ్వంసమైన రోడ్లు**

**-రోడ్లు, విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం**

**-ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ నష్టం**

**-వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి**

ప్రభాతవార్త, సూర్యాపేట:

వరుణ దేవుడు శాంతించాడు. వరద తీవ్రత తగ్గుముఖం పడుతుంది. పరిస్థితులు ఇప్పుడిప్పుడే చక్కబడుతున్నాయి. అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఆగస్టు 30, 31 తేదీలలో సెప్టెంబరు ఒకటవ తేదీన మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భారీ నష్టం జరిగింది. ఆకాశానికి చిల్లిపడ్డదా అనే సందేహం అందరిలో వ్యక్తమైంది. ఇంత భారీ వర్షాన్ని ఎప్పుడు చూడలేదని సూర్యాపేట జిల్లా వాసులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కోదాడ, చుట్టుపక్కల మండలాల్లో కురిసిన భారీ వర్షాలు గ్రామాలను జలదిగ్బంధంలోకి నెట్టాయి. ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి. కోదాడలో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఇళ్లలోకి సైతం నీళ్లు ప్రవేశించాయి. రెండు రోజులపాటు కోదాడ జలదిగ్బంధంలో ఉండిపోయింది. మంగళవారం వర్షం కురువకపోవడంతో వరద తగ్గుముఖం పడుతుంది. జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు అధికారులు నష్టాన్ని అంచనా వేసే పనిలో క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేశారు. సమగ్ర సమాచారాన్ని తెలుసుకొని నివేదికలను ప్రభుత్వానికి పంపే పనిలో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మోతే మండలం నామవరం గ్రామంలో జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదికలను అందజేయాలని ఆదేశించిన నేపథ్యంలో అధికారులు అదే పనిగా నివేదికలను సిద్ధం చేస్తున్నారు. ఎకరానికి రూ.10వేల నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సూర్యాపేట జిల్లాలోని ఎక్కువ నష్టము భారీ వర్షాలకు వాటిల్లింది. ప్రధానంగా కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో రైతాంగానికి తీరని నష్టము జరిగింది. జిల్లాలో 14,120 ఎకరాలలో వరి, 5,576 ఎకరాలలో పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు అంచనాలను రూపొందించారు. జిల్లాలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులకు రూ.92,50,000 తాత్కాలిక మరమ్మతులకు అవసరమని అంచనా వేశారు. 12.80కోట్లు శాశ్వత మరమ్మతులకు అవసరమని అంచనా వేశారు. అదేవిధంగా దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల మరమ్మతులకు 1.20 కోట్లు తాత్కాలిక మరమ్మతులకు, 32.25 కోట్లు శాశ్వత మరమ్మతులకు అవసరమని అంచనా వేశారు. ఇంకా జరిగిన నష్టాన్ని అంచనా వేసే పనిలో అధికారులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 15 చోట్ల చెరువులు తెగినట్లు గుర్తించారు. నల్లగొండ జిల్లాలో 650 ఎకరాల్లో వరి, పత్తి, మిరప పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వాడపల్లి, దామరచర్ల మండలం, వేములపల్లి, ఆమనగల్, గుర్రంపోడు, పెద్దపూర, చలకుర్తి, చందంపేట, తదితర మండలాల్లో అధికారులు పర్యటించి ప్రాథమిక అంచనాను ప్రభుత్వానికి అందజేశారు. నల్గొండ జిల్లాలో 22 చోట్ల ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన నష్టాన్ని పరిశీలిస్తే 70 నుంచి 80 శాతం మేరకు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోట్ల రూపాయల్లో నష్టము వాటిల్లింది. పంట నష్టము మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న నేపథ్యంలో నష్టం వాటిల్లిన ఎకరాల సంఖ్య పెరగనుంది. విద్యుత్ స్తంభాలు నేలకొరకడం, బ్రిడ్జిలు కూలిపోవడం, ట్రాన్స్ఫర్మర్లు కాలిపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసి పరివాహక ప్రాంతంలో 5 వేల ఎకరాలకు పైగా వరి పంటకు నష్టం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని మద్దిరాల, నూతనకల్, మోత్కూర్, అడ్డగూడూరు తదితర మండలాల్లో రహదారులు దెబ్బతిన్నాయి. రహదారుల మరమ్మతులకు కావలసిన నిధుల మంజూరుకు అంచనాలను తయారు చేస్తున్నారు. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు జరిపించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధ్వంసమైన రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కువ శాతం రోడ్లు, విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లింది. ఇది ఇలా ఉండగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వరద ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. హుజూర్నగర్, గోపాలపురం గ్రామాల్లో పర్యటించి రైతులకు నష్టపరిహారము మంజూరు చేయిస్తామని ఉత్తం హామీ ఇచ్చారు. చెరువు కట్టల మరమ్మతులకు నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. పూర్తిగా పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కూడా అనంతగిరి మండలం చనుపల్లి, పాలారం, గొండ్రియాల, తమ్మర తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారు. చిలుకూరు మండలం నారాయణపురం, కోదాడ పట్టణంలో కూడా పద్మావతి రెడ్డి వరద ప్రాంతాలను పరిశీలించి రైతులను, ప్రజలను ఆదుకుంటామన్నారు. ఏది ఏమైనాపుటికీ భారీ వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లింది.



